THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

[Part II—Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT.

Thirty-fifth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Monday, the 3rd March, 1958.

The House met at Half Past Eight of the Clock.

[Mr. Speaker in the chair]

QUESTIONS AND ANSWERS.

(See Part I)

మిస్టర్ స్పీకర్:— Motion for Continuance of Small pox at Vijayanagaram.

శ్రీ బి. శ్రీరామమూర్తిగారు అడ్జర్నమెంటు మోషన్‌కు నోటీసు ఇచ్చారు. అది అడ్జర్నమెంటు మోషన్ క్రిందకు రాదు. ఐనప్పటికీ గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దానికి సంబంధించిన వివరాలు తెలివిస్తామన్నారు.

"That the House may be adjourned to discuss an urgent matter of public importance, viz., the continuance of small-pox at Vijayanagaram which has resulted in thousands of attacks by November, 1957 and hundreds of deaths on account of the failure of the Government to take prompt preventive measures in the vaccination, etc. from the beginning despite the fact that the disease is spreading since Feb. 1957."

దీనిని గురించి మంత్రిగారు తెలివిస్తారా ?

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి):—స్మాల్ పాక్స్ అక్కడ ఉన్న మాట నిజమే. కాని చనిపోయినవారువేల సంఖ్యా, వందల సంఖ్యా అనేది టోటల్ ఎక్జాజిరేషన్. 1957 నవంబర్‌లో అటాక్స్ ఎక్కువైనాయి. అక్కడికి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వెళ్ళారు. స్పెషల్ మెషర్స్ తీసుకొన్నారు.

'The Assistant Director of Public Health has visited the municipality from time to time and stayed there for intensive small-pox con-

trol measures The Health Officer, Visakhapatnam was also deputed for assisting and organising control measures. There were in all 609 attacks and 191 deaths in this one year. I am so sorry that even this has occurred.'

191 మంది చనిపోవడము కూడా విచారకరమే కాని ఇప్పుడు దానిని అదుపులోనికి తేగలుగుతున్నారు. 79,204 వాక్సినేషన్స్ వేసినారు. ఇప్పుడు తగ్గు ముఖము పడుతున్నది దానికి గాను అడ్జర్న్ చేయవలసిన అవసరము లేదని నేను చెప్పుతున్నాను.

Calling attention to matters of urgent Public Importance re: Explosion of Gas Cylinder in All-India Industrial Exhibition

Mr. Speaker: The hon. Member Sri B. Sreeramamurthi has given notice calling attention of the hon. Home Minister to the explosion of gas cylinder during January 1958 in the All-India Industrial Exhibition at Hyderabad resulting in the death of 7 people and serious casualities to many.

హోంశాఖామాత్యులు (శ్రీ కె. వి. రంగారెడ్డి) —ఈ విషాద సంఘటన హైదరాబాదులో జరుగుతూ వున్న పారిశ్రామిక ప్రదర్శనము యొక్క స్టాలు (172) లో 22—1—1958 న రాత్రి8 గంటలకుజరిగినది. గాలిబుడగలకు ఉపయోగబడు హైడ్రోజన్‌తో కూడుకొనిన ఒక గ్యాస్‌సిలిండర్ ప్రేలి వెంటనే నలుగురు చనిపోయిరి. గాయపడిన 12 గురు ఉస్మానియా ఆస్పత్రికి తీసుకపోబడ్డారు. ఆస్పత్రిలో అదే రాత్రి ముగ్గురు, మరియు మరుసటిరోజు ఒక పిల్లవాడు చనిపోయినారు. మృతినొందిన వారి మొత్తము సంఖ్య ఎనిమిది (8). సూక్ష్మంగా గాయ పడినవారు అవుటు పేషంట్లుగా చికిత్స చేయబడినారు. మృతినొందిన ఎనిమిది మందిలో ఐదుగురు చిన్న పిల్లలు. ఒకడు 12 సంవత్సరముల వయస్సుగల బాలుడు. ఈ సిలిండరు యజమాని, ధూల్ పేట వాస్తవ్యుడు జగ్‌రాజుసింగ్. ఆస్పత్రిలో చనిపోయినాడు. సిలిండరు యజమాని పైన ఐ. పి. సి. సెక్షన్ 304 (ఎ) , 337, 338 మరియు ప్రేలుడుకు సంబంధించిన చట్టము క్రింద కేసు పెట్టబడింది.

పోలీసు విచారణలో జగ్‌రాజుసింగ్ సిలిండరులో అల్యూమినియం, ఆసిడ్, నీరు మున్నగువాటిని కలిపి హైడ్రోజన్ తయారు చేయుచుండెనని తెలిసినది. గ్యాసు ఎక్కువగా నింపినందున ఈ సంఘటన జరిగినది కాబోలు. ఈ పద్ధతిపైన గ్యాసు తయారు చేయకుండా పోలీసువారు చర్యలు తీసుకున్నారు. (భద్రతలేని వస్తువులలో ఇటువంటి గ్యాసు తయారుచేయకూడదని యిదివరకే 1957మే నెలలో ప్రభుత్వము వారు ప్రకటించినారు. అందుచేతనే పైన చెప్పబడిన చట్టముల క్రింద కేసు పెట్టబడినది.)

ఈ సంఘటన గురించి విచారణ కమిటీ స్థాపింప వలసినదిగా మరియు ప్రమాదానికి గురి అయిన వారి బంధువులకు సహాయము యివ్వవలసినదిగా సికింద్రాబాదు సోషలిస్టు పార్టీవారు కోరినారు. కాని ప్రేలుడుకు సంబంధించిన యాక్టు ప్రకారము కేంద్ర ప్రభుత్వము వారు కమిటీని ఏర్పాటు చేయవలసి

వుంటుంది. ఈ వ్యవహారములలో ఢిల్లీ చీఫ్ ఇనస్పెక్టరుకు సంఘటన తెలుపనయినది. శంకరన్ పేరుగల ఒక ఇనస్పెక్టరు తేదీ 24—1—1958 కి వచ్చి విచారణ చేసి పోయినారు. ఇండియన్ యాక్టు ప్రకారము ప్రభుత్వము సహాయము చేయుటకు అవకాశము లేదు. పారిశ్రామిక ప్రదర్శనము కమిటీవారు సహాయము చేసినట్లు తెలిసినది.

శ్రీ వి. కె. నాయక్ (సుల్తాన్‌బజార్):— ఇటువంటి ప్రమాదముల విషయంలో ఎగ్జిబిషన్ కమిటీ వారికి బాధ్యత ఉన్నదా ? ఇటువంటి గాస్ ఉపయోగించకూడదని చెప్పినప్పటికి దానిని ఉపయోగించే దుకాణాలను ఏర్పాటు చేయనిచ్చిన బాధ్యత ఎవరిది ?

శ్రీ కె. వి రంగారెడ్డి:—గాస్ సిలిండర్లను పరిశీలించే బాధ్యత కమిటీవారికి లేదు. ఆ బాధ్యత పోలీస్‌పై ఉన్నది. గత సంవత్సరమే దుకాణదారులెవరూ ఇటువంటి గాస్‌ను ఉపయోగించకూడదని పోలీస్‌వారు ఆర్డర్స్ ఇచ్చినారు. కాబట్టి ఏ దుకాణదారైనా దీనిని ఉపయోగిస్తున్నట్లు కమిటీవారు తెలుసుకొనుట అసాధ్యముకనుక అందులో వారి తప్పులేదని మా అభిప్రాయము.

శ్రీ వి. కె. నాయక్ —ఇక ముందైనా లైసెన్సులు ఇచ్చేటప్పుడు ఇటువంటి విషయములను గురించి పరిశీలన జరుపుతారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి:—తప్పకుండా జరుపుతాము.

Budget—General Discussion

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు—జనరల్) :—అధ్యక్షా, 1958— 59 సంవత్సరం బడ్జెటును ప్రవేశ పెడుతూ శ్రీ గోపాలరెడ్డి గారు 40 పేజీల ఉపన్యాసం ఇచ్చారు. ఐతే వారి ఉపన్యాసములో వారికి సంగీత కళయందు గల ప్రావీణ్యతను చూపడానికి కొంత ప్రయత్నం చేశారు. ఇది వరకు వారు 7 పర్యాయములు బడ్జెట్‌ను శాసన సభలకు సమర్పించారు. ఇది 8వ పర్యాయం. గత 7 పర్యాయములు వారు ముఖారీ రాగముచే పాడుతూవచ్చారు. ముఖారి రాగములో పాడుటయందు చాలా ప్రావీణ్యం ఉన్నవారు. ఈ సంవత్సరము ఇక్కడ ఆనంద భైరవిలో పాడటానికి ప్రయత్నం చేశారు.

మిస్టర్ స్పీకర్.—ఉమ్మడి మద్రాస్ రాష్ట్రములో ఏరాగంలో పాడివారో? ముఖారిలో పాడేవారో, ఆనంద భైరవిలో పాడేవారో, సావేరిలో పాడేవారో మనకు అనవసరం.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—ముఖారీలో పాడడంలో ప్రత్యేకమైన అనుభవం ఉన్నవారు రెండవ రాగంలో ఆలాపించడం వల్ల అపస్వరములు పలుకవచ్చు. ఆనందభైరవి ఆనందాన్ని కల్గించలేక పోవచ్చు. మన బడ్జెట్ మిగులు బడ్జెట్ అని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పటానికి ప్రయత్నం చేశారు. ఈ బడ్జెట్ ఎందువల్ల మిగులు బడ్జెట్ అయినదో వారు గమనించవలసి ఉన్నది. ఈ సంవత్సరం కొత్త పన్నులనువేటిని విధించటం లేదని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పున్నారు. వేయదలచిన పన్నులన్నిటిని ఇదివరకే చాల ఎక్కువగా వేసిన విషయం వారికి తెలిసినదే. పన్నులను ఎక్కువగా విధించటం, చేయవలసిన ఖర్చులను చేయకుండా దేశపురోభివృద్ధికి కావలసిన పథకములను అమలు జరుపక పోయినందువల్ల కొంత మిగులు కనిపించినా కనిపించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వముకూడ ప్రజల మీద ఎన్నో పన్నులు విధించటం జరిగింది. సామాన్య ప్రజల మీద విపరీతమైన పన్ను భారం పడింది. ఈ విధంగా

ప్రజల జీవనస్థాయిని పెంచడానికి తగినంత ప్రయత్నంచేయక పోయినప్పటికి వారిమీద ఎన్నో విధాల హెచ్చు పన్నులువిధిస్తూ మిగులుబడ్జెటును చూపించటం ప్రశంసింపదగ్గ విషయంకాదు. హెచ్చు పన్నులు ఇచ్చుకోలేక ప్రజలు కండ్ల నీళ్లు పెట్టూ ఉంటే దానిని ఆనందబాష్పాలుగా ఎంచి ఆనందభైరవిని పాడి చూడటం ఆనందింప దగ్గ విషయంకాదు ఈ విధంగా భావించటం చాలపొరపాటు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సాధారణ ప్రజలమీద పన్నులు విధించినవి. ఈ విధంగా హెచ్చు పన్నులు విధించి నప్పటికి గూడ దేశ పురోభివృద్ధికి అత్యవసరమైన పద్దుల విషయంలో తక్కువగా ఖర్చు చేయటం మనము చూస్తున్నాము. దీనికి తోడు ఉద్యోగస్తులకు ఇచ్చే జీతాల మొత్తం పెరిగి పోతున్నది. పరిపాలనా నిర్వాహణకు అనాటికానాడు హెచ్చు ఖర్చు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు తక్కువ డబ్బు హెచ్చించడం వల్ల పేద ప్రజానీకం లోనే వృద్ధి చెందదు. విద్యా విషయంలో 41 లక్షల రూపాయలు తక్కువ ఖర్చు చేశారు. ప్రజారోగ్యం విషయంలో 234 వేల రూపాయలు తక్కువ ఖర్చు పెట్టారు. మనదేశం వ్యవసాయ దేశమని వ్యవసాయ ఉత్పత్తులపైననే మన పురోభివృద్ధి ఆధారపడి ఉన్నదనిచెప్తూకూడ వ్యవసాయపద్దు క్రింద 2,724 వేల రూపాయలు తక్కువ ఖర్చు చేయడం జరిగింది. సహకార పద్దు క్రింద గూడ 1476 వేల రూపాయలు తక్కువ ఖర్చుచేశారు. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని సోషలిస్టు తరహా సమాజం స్థాపించాలని చెప్తూతూ కూడ పరిశ్రమల పద్దు క్రింద 1379 వేల రూపాయలు తక్కువ ఖర్చు పెట్టారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పద్దు క్రింద గూడ 1477 వేల రూపాయలు తక్కువ ఖర్చు చేయడం జరిగింది. నేను చెప్పిన ఈ పై మొత్తాలన్నీ రెవిన్యూఖాతాకు సంబంధించినవి. కాపిటల్ ఖాతాలో గూడా ఎంతెంత మొత్తం ఖర్చు కాకుండా మిగిలి పోయిందో గమనించవలసి ఉంది. ఇరిగేషన్ క్రింద 5241 వేలు ప్రజారోగ్యం క్రింద 57 లక్షలు , మల్టీ రివర్ స్కీమ్సు క్రింద 65 లక్షలు, సివిల్ వర్క్సు క్రింద 65 లక్షలు, రోడ్ ట్రాన్స్ పోర్టు క్రింద 5 లక్షలు, ప్రభుత్వ వ్యాపార పద్దుల క్రింద 10 లక్షలు, మిగిలిపోవడం జరిగింది. అదే విధంగా ఎలక్ట్రిసిటీ మొదలైన శాఖల విషయంలో కూడ ఖర్చు తక్కువ చేస్తున్నారు. ఈ విధంగా తక్కువ మొత్తాలు ఖర్చుపెడుతూ మిగులు బడ్జెట్ అని చెప్పుకోవడంలో అర్థం కనబడటం లేదు. ప్రజల దైనందిన జీవితంలో కష్టములను తొలగించుటకు కావలసిన ప్రణాళికలను అమలు జరుపకుండా మిగులు బడ్జెట్ అని చెప్పుకున్నందువల్ల జరిగేదేమీ లేదు.

ఈ విధంగా నేషన్‌బిల్డింగ్‌వర్క్సు విషయంలో ప్రభుత్వం చాలా సీతకన్ను వేస్తున్నది. నేషన్‌బిల్డింగ్‌వర్క్సుకు ఖర్చు పెట్టలేకపోతూ ఆనందభైరవి ఆలాపిస్తాముఅంటే మాత్రం దానిని ప్రజలు ఆనందభైరవిగా ఏ మాత్రం స్వీకరించటానికి సిద్ధంగా లేరు. ఆనందభైరవిలో ఆలాపన చేస్తు చేస్తూ ఉంటే అస్వస్థతులలో అది వాదనామక్రియ కిందకు మారే ప్రమాదం ఉన్నది. అందుకని నేషన్ బిల్డింగ్ వర్క్సుకు ప్రభుత్వం తీసుకొన్నంతవరకు ఖర్చు పెట్టుటకు ప్రయత్నించటం అవసరం. బడ్జెటులోచూపించే టప్పుడు పెద్ద పెద్ద అంకెలు చూపించటం, ఖర్చు చేసేటప్పుడు తక్కువ చేయటం జరుగుతోంది. మాకు యిందులో చూపించిన పద్దుల మీద నేరుగా ఖర్చుపెట్టటం జరుగుటలేదు. ఖర్చు చేయక పోవటానికి ఉద్యోగులే కారణమని కొంత మంది మిత్రులు చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు. మంత్రుల వద్దకు అనేక మంది తమ సమస్యలు represent చేసుకొనుటకువస్తారు. వచ్చిన వారు మినిస్టర్లుకు మిత్రశక్తులయితే, వారికి సంబంధించిన ప్రాంతాలలోని పనులు తీసుకొనటం, మిగతాప్రాంతాలలో చాలా సందర్భాలలో అడ్డు పుల్లలు వేసి, ఆఫీసర్లను సరైన పద్ధతిలో నడవనీయని సందర్భాలు మాకు వినవస్తున్నాయి. ఆ విష యంలో ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలి,

తరువాత తెలంగాణా వెనుకపడ్డ ప్రాంతమనేది ఇక్కడ ఉన్న 300 మంది గౌరవసభ్యులు గుర్తిస్తున్నారు. వెనుక పడిన ప్రాంతానికి బడ్జెట్ allot చేసేటప్పుడు, ముందుకు పోయిన ప్రాంతంతో సమానంగా తీసుకు వెళ్లలేకపోయినా, ఏ విధంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనేది ఆలోచించవలసిన అవసరం ఉన్నది. వెనుకబడిన ప్రాంతాల విషయములో మనము సరైన పద్ధతిలో ఆలోచించనప్పుడు స్వార్థపర శక్తులు అక్కడి ప్రజల వెనుకపడినతనాన్ని, యిబ్బందులను ఆధారం చేసుకొని ప్రజానీకాన్ని రెచ్చగొట్ట డానికి ప్రయత్నం చేస్తుంటాయనే దానిని మనం వేరుగా చెప్పుకోవలసిన అవసరం లేదు. . . . ఇల్లాంటి ప్రమాదాలు రాజకీయంగా, యితరత్రాఉన్నప్పుడు ఈ వెనుక పడ్డ ప్రాంతాన్ని ముందుకు తీసుకు పోవు టకు ప్రత్యేకశ్రద్ధ వహించక పోగా, అక్కడి ప్రజల యొక్క ఆందోళన , యిబ్బందులు, తెలివిహీనత ఆధారంగా తీసుకొని రెచ్చగొట్టడానికి సిద్ధంగా ఉన్నవారికి పూర్తిగా ప్రభుత్వం అవకాశాలను కల్పిస్తూ వాళ్లచేతుల్లో ఆయుధాలను పెడుతోందనేది మనకు కనబడుతుంది. తెలంగాణా వెనుక పడిన ప్రాంత మని , అభివృద్ధి చేయాలని అనుకొంటున్నామని పదే పదే చెబితే సరిపోదు. విద్యవిషయంలో , ఇంకా కొన్ని విషయాలలో అంకెలుపోల్చి చూద్దాము. అదృష్ట వశాత్తో దురదృష్టవశాత్తో ఆంధ్రప్రాంతం అభివృద్ధిప్రాంతమని అనుకోవడంజరుగుతోంది. కాని అది సరైనదని అనుకోను. ఆంధ్రలో 4 జిల్లాలలో కొంత భాగము తీసేస్తే , తక్కినదంతావెనుక పడిన ప్రాంతంగా ఉన్నది. అక్కడ డబ్బు ఇవ్వ డంలో గాని, ఖర్చు పెట్టడంలోగాని, మాకు ఏమీ అభ్యంతరం లేదు. తెలంగాణాలో తక్కువ ఖర్చు పెట్టారు అనే పాయింట్ వచ్చినప్పుడు తెలంగాణా ప్రజలను రెచ్చగొట్టడానికిగాని, వారి ఇబ్బందులు ఆధారంగా తీసుకొని ఆట ఆడటానికి ప్రయత్నం చేస్తున్నారు అనే ధోరణితో కాకుండా, వెనుక పడిన ప్రాంతం విషయంలో శ్రద్ధ చూపలేదు అనేది చెప్పటానికి మాత్రమే ఇవి ఎత్తి చెబుతున్నాననేది గమ నించాలి. తెలంగాణా, ఆంధ్ర పోలిస్తే ఆంధ్రలో రాయల సీమ, శ్రీకాకుళం—ఆ వెనుక పడ్డ ప్రాంతానికి కూడా ఖర్చుపెట్టారని అనుకోను—ఎందుకంటే వారిలో ప్రభుత్వం మీద pressure వేసే శక్తులు చాలా తక్కువ ఉంటాయి. మినిష్టర్లుకు చొరవ ఉన్నది, కాబట్టి కొన్ని ప్రాంతాలలో ఏమైనా కొంత ఖర్చు పెట్టితే పెట్టవచ్చు. విద్య విషయంలో ఆంధ్రకు కేటాయించిన బడ్జెటుకన్న రూ. 22,29,000 ఎక్కువ ఖర్చు పెట్టారు. తెలంగాణాలో రూ. 63,99,000 తక్కువ ఖర్చు పెట్టారు. దీనికి కారణం ఏమిటి ? వైద్యం—ఆంధ్రకు రూ. 4,59,000 ఎక్కువ, తెలంగాణాకు రూ. 1,75,000 తక్కువ ఒక్కపాయ్ తెలంగాణాకు తక్కువ ఖర్చు పెట్టడం అంటే ఇక్కడ ఒక మనిషిని మీరు (ప్రభుత్వం) చంపడం అన్న మాట. ప్రజారోగ్యమునకు ఆంధ్రలో రూ. 7,77,000 ఎక్కువ, తెలం గాణాకు రూ. 10,11,000 తక్కువ. కాపిటల్‌లోపల సివిల్‌వర్కు—ఆంధ్రలో రూ. 59,45,000 ఎక్కువ ఖర్చు, తెలంగాణాలో రూ. 125,37,000 తక్కువ. ఆంధ్రలో, తెలంగాణాలో—రెండు చోట్లా తక్కువ ఖర్చు పెట్టినప్పుడు, ఆ తేడాకూడా పరిశీలిద్దాము—కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాక్సు ఉన్నవి. ఆంధ్రలో 2 లక్షలు మాత్రమే తక్కువ ఖర్చు పెట్టారు. తెలంగాణాలో రూ.12 లక్షలు తక్కువ ఖర్చుపెట్టారు. ఆంధ్రదానితోచూస్తే మనకు కేటాయించబడింది సగమేననేది మాత్రం మీరు దృష్టిలో పెట్టుకోవాలి. వ్యవసాయం—ఆంధ్రలో పది లక్షలు తక్కువ, తెలంగాణాకు 12 లక్షలు తక్కువ. ఈ తేడా ఎందుకు ? తక్కువ ఖర్చు పెట్టవలసి వచ్చినప్పుడు దామాషాని ఎందుకు ఖర్చు పెట్టరు ? తెలంగాణాకు ఆంధ్రకు పోల్చి బడ్జెటు చూస్తే ఆంధ్రకు 200 అయితే, తెలంగాణాకు 100 యివ్వడం జరుగుతోంది.

ఆర్థిక మంత్రి (డాక్టర్ బి. గోపాలరెడ్డి):—ఒక్క సంవత్సరములో ఆంధ్రలో ఎంతఖర్చు, తెలంగాణాలో ఎంతఖర్చు అనేది చూచుటకంటే టోటల్ హైదరాబాదులో అంతకు ముందు ఎంత ఖర్చు అయినదీ, last year ఎంత ఖర్చు అయినదీకూడా సభ్యులు దృష్టిలో పెట్టుకోవాలి నా జవాబు లో చెబుతాను.

శ్రీ కె. యల్. నరసింహారావు:—అట్లాంటి లెక్కలు డిమాండ్‌వైజు చర్చ వచ్చినప్పుడు మేము కూడా ప్రభుత్వంముందు పెట్టుటకు సిద్ధముగా ఉన్నాము. కాని దానికన్న ఎక్కువ ఉంటే ఉండవచ్చును. కాదనటము లేదు. ఇక్కడి ప్రజల విద్యా విహీనత తొలగించాలని కంకణము కట్టుకొన్నవాళ్ళుగా చెప్పు కొంటున్నారు. కాబట్టి వెనుకబడ్డ ప్రాంతంలో నిరుటికన్న ఈ ఏడు ఒక రూపాయి ఎక్కువ అయినదా, లేదా, పరిశీలించాలి. వెనుక పడ్డ ప్రాంతం అభివృద్ధి కొరకు కేటాయించిన డబ్బు అంతా ఖర్చు పెట్టలేక పోవుటకు కారణము ఏమిటి. ఆంధ్ర ప్రాంతంలో , వారికిచ్చిన కోటా కన్న ఎక్కువ ఖర్చు పెట్టు టకు కారణం ఏమిటి ? అనేది ప్రభుత్వం పరిశీలించాలి. తెలంగాణాలో ఉన్న సెంటిమెంట్సును రెచ్చ గొట్టడానికి ప్రయత్నించేశారని గాని, లేక వాటిని చూడటానికి కళ్ళు మూసుకు కూర్చొని సవరించు కోవటానికి ప్రయత్నించకుండా ఉండటంగాని ఏ మాత్రం సరైనదికాదు. ఈ విభేదాలు రాకుండా చూడ వలసిన అవసరం పాలకులమీద ఉన్నది. ముఖ్యంగా ఇక్కడ రాజకీయంగా ఒక పెద్దచరిత్ర ఉన్నది. హైదరాబాదు సంస్థానంలో రజాకార్ల దాడి క్రింద ప్రజలు అణిగి మణిగి పోయారు. పోలీసు యాక్షన్ తరువాత ఆంధ్ర ప్రాంతం నుంచి కొందరు మిత్రులు వచ్చి ఇక్కడ అల్లరి చేశారు. అందుకనే తెలంగాణా ఉద్యమమంటూ విశాలాంధ్రకు వ్యతిరేకంగా లేవనెత్తబడింది. దానికి గట్టి పునాది ఏర్పడిందని ప్రభుత్వం గుర్తించాలి. ఇక్కడ ప్రజల రాజకీయ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని వాళ్ళలో వ్యతిరేకత రాకుండా మన వెంట కలుపుకు తీసుకు పోవడం ఎట్లా ? అనేది ముఖ్యంగా ఆంధ్రనుంచి వచ్చిన నాయకులు, బాధ్యత తీసుకొని మంత్రివర్గములో ఉన్న మిత్రులపైన ఉన్నదని మాత్రము చెప్పదలచుకొన్నాను. అయితే యీ కొత్త బడ్జెటులో తక్కువ ఖర్చు చూపెట్టి యిది మిగులు బడ్జెటు అని చెప్పటం, నేషన్‌బిల్డింగ్‌వర్క్సుకు సరైన పద్ధతిలో ఖర్చుచేయక పోవటం, తరువాత వెనుక పడిన తెలంగాణాకు ఈ విధంగా చేయటం— అనేది ఏ మాత్రం సబబు కాదు. తెలంగాణాకు తక్కువ, ఆంధ్రకు ఎక్కువ ఖర్చుపెట్టిన పద్దులు కనపడుతున్నాయి. అదే విధంగా ఆంధ్రకు తక్కువ, తెలంగాణాకు ఎక్కువ ఖర్చు పెట్టిన పద్దు ఏదైనా ఉన్నదాఅని చూస్తే ఎక్కడా కనపడలేదు. ఇట్లాంటివి రాకుండా జాగ్రత్త పడి ఇక్కడ పెరుగుతున్న వ్యతి రేకత, ఆందోళన అదుపులో పెట్టుటకు అవకాశాలు కల్పించాలి. అటువంటి అవకాశాలు కల్పించకుండా ఎవరైనా ఈ సమస్యలు మీ ముందుకు తీసుకు వచ్చినప్పుడు తెలంగాణా సెంటిమెంట్సును రెచ్చగొడుతున్నా రని, వాళ్లను అదరించి, బెదరించి, కళ్ళు ఎర్ర చేసినంత మాత్రాన ఈ సమస్యలు పరిష్కారంకావు ఇక్కడ సెంటిమెంట్సును అర్థం చేసుకుంటూ వాళ్లను ముందుకు తీసుకు పోవడానికి ప్రయత్నం చేయుట అవసరమని చెబుతున్నాను. ఇప్పుడు ఈ మిగులు బడ్జెటు అంటూ యిచ్చి దీనిని ఆనందభైరవి అంటు న్నారు. లెక్కల ప్రకారం మిగులు చూపించారు. ఆర్థిక విషయాలలోపల ఆనందభైరవి ఆలాపించటం అందరికీ సాధ్యమా ?ఆర్థిక వ్యవహారాలు—ఒక రాష్ట్రానికి సంబంధించిన వాటిలోపల ఆనంద భైరవి ఆలా పించాలంటే దేశ, విదేశ, మానవకోటి కళ్యాణానికంతా పాటు పడగల పరిస్థితులుండాలి. అది ప్రతి వ్యక్తికి సాధ్యమయ్యే విషయం కాదు. కృష్ణమాచారిగారు తమ స్థానాన్ని వదిలి పెట్టి పోతున్నారంటే మన ఆర్థిక మంత్రిగారికి చాలా బాధ వేసినది. కృష్ణమాచారిగారు పోతున్నందుకు కంట నీరు పెట్టిన వారు మన స్టేటులో ఎవరైనా ఉన్నారా అంటే, అది మన ఆర్థిక మంత్రిగారేనని చెప్పవలసి ఉంటుంది. తరువాత

స్పుట్నిక్ పేరు తీసుకు వచ్చారు మన రెండవ పంచవర్ష ప్రణాళిక రెండో స్పుట్నిక్ అన్నారు. ఇది అమెరికన్ స్పుట్నికా లేక సోవియట్ స్పుట్నికా అనేది ఒక సమస్యగా ఉన్నది

ఇప్పుడు మన ప్రభుత్వంవారు "సోషలిస్టిక్ ప్యేటర్న్ ఆఫ్ సొసైటీని నిర్మిస్తున్నామని" చెబుతున్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి సోషలిస్టిక్ ప్యేటర్న్ ఆఫ్ సొసైటీకి సంబంధించిన ప్రతిబింబం ఈ బడ్జెటులో కనుపించవలసిన అవసరం ఉన్నది. గోపాలరెడ్డిగారు ఇది ఒక స్పుట్నిక్ అన్నారు. ఇది ఆకాశహర్మ్యాల్లో విహరించే స్పుట్నిక్కో, పాతాళానికి పోయే స్పుట్నిక్కో, అర్థంచేసుకోవలసిన బాధ్యత అందరిపైన ఉన్నది. మనం పరిశ్రమలను అభివృద్ధి చేయకపోతే, సోషలిస్టిక్ ప్యేటర్న్ ఆఫ్సొసైటీని స్థాపించగలుగుతామాఅన్నది ఆలోచించాలి. మనం పరిశ్రమలను అనుకొన్నంతవేగంగా అభివృద్ధిచేయలేక పోవచ్చును. కాని మన ధోరణి ఎట్లా ఉన్నదో పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. 1958—59 వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం పరిశ్రమలకు ఎంత కేటాయించింది ? పరిశ్రమలకు గతసంవత్సరంకన్నా ఈ సంవత్సరం 30 లక్షల 72 వేల రూపాయలు తక్కువ కేటాయించింది. అయినప్పటికి, "మనం సోషలిస్టిక్ప్యేటర్న్ఆఫ్ సొసైటీ వైపు పోతున్నామని" ప్రభుత్వం అంటున్నది. ప్రభుత్వం పరిశ్రమలకు ఖర్చు పెట్టిన పద్దు చూసినప్పటికీ, 46 లక్షల 29 వేల రూపాయలు తక్కువగా ఖర్చు పెట్టింది. కమ్యూనిటీ డెవలప్మెంట్ బ్లాక్స్కు గత బడ్జెటులో కేటాయించిన దానికంటె 9 లక్షల రూపాయలు తక్కువగా యీ సంవత్సరం బడ్జెటులో కేటాయించింది. "మన దేశం బీదది, మన దేశంలో 80 పర్సెంటు వ్యవసాయ దారులు ఉన్నారు. రైతుల ఆర్థిక పరిస్థితులను బాగుపర్చాలి" అని మనమందరము అనుకొంటున్నాము. ఈ ప్రభుత్వం వ్యవసాయానికి ఎంత కేటాయించిందో చూడండి. వ్యవసాయానికి గతంలో మనం కేటాయించిన దానికి, ఇప్పుడు కేటాయించిన లెక్కలు పోల్చి చూస్తే, ఈ సంవత్సరం 3 లక్షల రూపాయలు మాత్రమే ఎక్కువగా కేటాయించారు. వ్యవసాయానికి ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించలేక పోవటానికి కారణం ఏమిటని మంత్రిగారిని అడగదలచుకొన్నాను. అట్లాగే బహుళార్థసాధక నదీ పథకాలకు గత సంవత్సరం కేటాయించిన దానికంటే , యీ సంవత్సరం 63 లక్షల 25 వేల రూపాయలు తక్కువ కేటాయించారు. దీనికి కారణం ఏమిటి ? "వ్యవసాయం అభివృద్ధి చెందాలి, ఎలక్ట్రిసిటీ అభివృద్ధి కావాలి అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది"అని మన మందరము అంటాము. కాని అందుకు మన బడ్జెటులో కేటాయిస్తున్నది ఎంత ? ఆ విధంగా తక్కువ కేటాయించటానికి కారణమేమిటని మంత్రిగారిని అడుగుతున్నాను. "బహుళార్థసాధకనదీ ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే కదా మన దేశం అభివృద్ధి చెందేది ? గోదావరి వేలీ ప్రాజెక్టును మనం సరైన పద్ధతిలో నిర్మించి , దానిని ముందుకు తీసుకు పోతేనే కదా మన తెలంగాణా అభివృద్ధి చెందేది ?" అని మనం అంటే , దానికి మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారో ఆలోచించవలసి ఉన్నది. అదేవిధంగా , ప్రజారోగ్యం విషయంలో కూడా ఇదివరకు కేటాయించిన దానికంటె నాలుగైదు లక్షల రూపాయలు తక్కువగా యీ సంవత్సరం కేటాయించటం జరిగింది. ఇందుకు కారణం ఏమిటి ? ప్రజలకు అవసరమైన వాటిపై తక్కువ డబ్బు కేటాయిస్తూ తగినంత ఎక్కువ డబ్బు కేటాయించనటువంటి ఈ ప్రభుత్వం సోషలిస్టిక్ప్యేటర్న్ఆఫ్సొసైటీని స్థాపించటం సాధ్యమా అని అడుగుతున్నాను. ఈ విషయాల గురించి మంత్రిగారు వివరంగా సమాధానం చెప్పవలసిఉన్నది.

తెలంగాణా ఉద్యోగులలో ఈ నాడు చాలా ఆందోళన ఉన్నది. తెలంగాణా ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు అంటే, ఆంధ్ర ఉద్యోగులంతా కడుపు నిండా తింటున్నారని మేము అన్నట్లుగా

ఎవరూ భావించవద్దు. మేము తెలంగాణా ఉద్యోగుల విషయం చెప్పినప్పుడల్లా, ఆంధ్ర ఉద్యోగులకు కూడ కష్టాలున్నాయని చెబుతున్నాము. తెలంగాణా ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలు ప్రభుత్వం ముందర పెడుతున్నప్పుడు, ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయాలు జరగటం లేదు అని మేము అన్నట్లుగా ఎవరైనా భావిస్తే వారు పొరబాటు పడుతున్నారని, మమ్మల్ని కావాలనే తప్పుడుగా చిత్రించటానికి ప్రయత్నం చేస్తున్నారని నేను చెప్పవలసి ఉన్నది. ఏ కారణాలవల్ల నైతే నేమి, తెలంగాణా ఉద్యోగులలో ఈనాడు చాలా అనుమానాలు ఉన్నాయి. ఆంధ్రులంటే వారికి చాలా భయంగా ఉన్నది. ఇదివరకు రజాకార్ల కాలంలో హిందూఉద్యోగులు ఏ విధంగా భయపడ్డారో, అదే విధంగా ఈ రోజున తెలంగాణా ఉద్యోగులు భయపడుతున్నారు. వారు భయపడటం అలవాటై, ఆ విధంగా భయపడటం లేదు. వారికి నేరుగా అన్యాయాలు జరగటంచేత వారావిధంగా భయపడుతున్నారు. ఈ సందర్భంలో నేను కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఆంధ్రాలో ప్రొబేషనరీస్ ఉన్నారు. వాళ్లను సీనియర్స్‌గా గుర్తించి, ప్రమోట్ చేసే అవకాశాలు ఉన్నాయి. కాని తెలంగాణాలో ఆ విధంగా లేదు. ఈ రెండింటికీ క్లేష్ వస్తున్నది. ప్రొబేషనరీస్‌ను సీనియర్స్‌గా గుర్తించి, వారిని ప్రమోట్ చేయటం జరుగుతోంది. తెలంగాణాలో కొన్ని సంవత్సరాలుగా ఆ పోస్టు కొరకు ఎదురు చూస్తూ, సీనియారిటీ లిస్టులో ఉన్నవారిని ప్రమోట్ చేయలేదని తెలుస్తున్నది. దానిని గురించి ప్రభుత్వం పరిశీలన చేయవలసి ఉన్నది. తెలంగాణాలో ఏర్పడే ఖాళీలను తెలంగాణావారితోనే భర్తీ చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. సెక్రటేరియట్‌లో ఖాళీ అగు పోస్టులు భర్తీ చేయవలసి వచ్చినప్పుడు, 2:1 నిష్పత్తిలో భర్తీ చేయవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం ఆర్డర్స్ జారీ చేసింది. ఈ మధ్యనే హైదరాబాదు సిటీలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటులో పది పోస్టులు ఖాళీ అయ్యాయి. ఐదుగురిని నేరుగా తీసుకొంటామని, ఐదుగురిని ప్రమోషన్ ద్వారా తీసుకొంటామని డిక్లేర్ చేయటం జరిగింది. కాని వాస్తవంలో జరిగింది ఏమిటి ? నేరుగా తీసుకొనే వారిని మాత్రమే తెలంగాణా వారిని తీసుకొన్నారు. ఎందుకంటే వాళ్లకు ముల్కీ లేకుండా తీసుకోటానికి వీలు లేదు గనుక. ప్రమోషన్స్ ద్వారా తీసుకొనే ఐదు పోస్టులలో నలుగురు ఆంధ్రులకు ప్రమోషన్ ఇచ్చారు. ఈ విధంగా ఎందుకు జరిగింది ? ప్రభుత్వం జారీ చేసిన ఆర్డర్సుకు, అవి అమలు జరుగుతున్న విధానాలకు చాలా తేడా ఉంటున్నది. వీటిని పరిశీలిస్తే తెలంగాణా ఉద్యోగులు ఎందుకు భయపడుతున్నారో అర్థంఅవుతుంది. తెలంగాణా ఉద్యోగులు అలవాటుగా భయపడటం లేదని, వాళ్లకు జరుగుతున్న అన్యాయాలు చూసి భయపడుతున్నారని అర్థం అవుతుంది. తెలంగాణా ఉద్యోగులకు జరుగుతూన్న అన్యాయాలను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం చాలా ఉన్నదని చెబుతున్నాను. యన్. జి. ఓ. ల విషయంలో గోపాలరెడ్డిగారు ప్రశ్నల సమయంలో జవాబు చెబుతూ, "12 రూపాయలు కాదు పెంచింది" అని అన్నారు, వారు బడ్జెటు ఉపన్యాసం తెలుగులో చదివారు. అందుచేత నేను కూడా వారి తెలుగు ఉపన్యాసంలో ఉన్నదే కోట్ చేసి చూపిస్తాను. "1958 జనవరి నెలలో పరిస్థితులను తిరిగి పరిశీలించిన పిదప, నెలకు . . . ."

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అది తెలుగు అనువాదం.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—అనువాదం సరిగా చేయలేదా ?

Dr. B. Gopala Reddy: He is reading from the translation

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—33 వ పేజీలో ఉంది.

"Again in January 1958, the Government reviewed the position and announced a further increase of Rs. 6 p.m. to those drawing upto Rs. 100 p.m. It was also decided that employees drawing above Rs. 100 p.m. but below Rs. 200 p.m. stationed in the twin cities of Hyderabad and Secunderabad, will also be entitled to an Ad Hoc increase of Rs. 6 p.m. in the rate of dearness allowance subject to marginal adjustments". అంటే దీనిఅర్థం ఏమిటి ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—రెండూ కలిపి సమన్వయం చేసుకోవాలి. లేక పోతే దూరాన్వయం అవుతుంది.

శ్రీ పి. సుందరయ్య.—ఇంగ్లీషుయొక్క ఏ గ్రామరు ప్రకారం చూసినా ఆ అన్వయం రాలేదు. రేపు గోపాలరెడ్డిగారు గ్రామర్ వ్రాస్తే ఆ "గోపాలరెడ్డి గ్రామర్" ప్రకారం మేము అర్థం చేసు కొంటాము.

శ్రీ కె. యల్. నరసింహారావు:—ఇప్పుడు సుందరయ్య గారు యన్. జి. ఒ. ల గురించి ఉన్నది చదివి వినిపించారు. నాకు ఆ ఇంగ్లీషు గ్రామర్ విషయంలో అనుభవం లేదు. ఏమైనప్పటికీ, గోపాల రెడ్డిగారు ఏ గ్రామరైనా దగ్గరపెట్టుకొని చదివి, మేము చెప్పిన అభిప్రాయం అందులో ఎక్స్‌ప్రెస్ చేస్తూఉంటే, దానిని ప్రభుత్వం చేత ఒప్పించి చేయించవలసిన బాధ్యత వారిమీద ఉన్నది. బడ్జెట్ స్పీచ్‌ను అంతగా అగౌరవపరచే అవసరాన్ని మంత్రిగారు తీసుకోరని అనుకొంటాను.

కరువు పరిస్థితుల గురించి వారు బడ్జెట్ స్పీచ్‌లో 10 వ పేజీలో చెప్పారు. కరువు పరిస్థితులు తెలంగాణాప్రాంతంలో ఉన్నాయని వారుచెప్పారు. అక్కడ కరువు పరిస్థితులు ఉన్నాయని ఖమ్మం జిల్లా ప్లానింగ్ బోర్డు, కలెక్టర్ కూడ వ్రాయటం జరిగింది. తెలంగాణాను కరువు ప్రాంతంగా పరిగణించి ప్రభుత్వం చేసినసహాయం ఏమిటి ? మంత్రిగారి బడ్జెట్ ఉపన్యాసంలో ఏమి ఉన్నదో చదివి వినిపిస్తాను.

"మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, అనంతపురం, నెల్లూరు, కర్నూలు, గుంటూరు ప్రాంతా ల్లోని కొన్ని భాగల్లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నందున, ఆయాగ్రామల్లో ఈ ఏడాది శిస్తు వసూలును, బకాయీల వసూళ్లను అలాగే తక్కావీ అప్పుల వసూళ్లను ఒక ఏడాదిదాకా వాయిదా వేస్తూ ప్రభుత్వం ఇటీవలనే ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా వాయిదా వేయటమే కాక, ఈ క్రింది జిల్లాల్లో చిన్న నీటి పారుదల పనుల క్రింద అదనంగా రూ. 10.20 లక్షల మొత్తాన్ని మంజూరుచేయ టానికి నిశ్చయించింది."

అవి శ్రీకాకుళం, నెల్లూరు, కడప, కర్నూలు, జిల్లాలు కాని అందులో తెలంగాణా ప్రాంతం లేదు. తెలంగాణా ప్రాంతంలో కరువు పరిస్థితులు లేవా అని అడుగుతున్నాను. ఇక్కడ వర్షాలు కురువక పోవటంచేత ప్రజలు నష్టపడటం జరిగింది. వ్యవసాయం చేసుకోటానికి 20 ఎకరాలు దున్నుకొంటే, 5 ఎకరాలలో మాత్రమే ఈ సంవత్సరం రైతు వ్యవసాయం చేయగలిగాడు. తెలంగాణా జిల్లాలలో పంటలు దెబ్బతిన్నాయి. కాని ఇక్కడి ప్రజలకు సహాయం చేయటానికి ప్రభుత్వం ప్రయత్నించటంలేదు. మా జిల్లాకు గవర్నర్ వచ్చినప్పుడు వారి వద్దకు రిప్రజెంట్ చేయటం జరిగింది. ప్రభుత్వం ఈ జిల్లాలకు

ఏమి సహాయం చేశారని అడుగుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఒకటి రెండు తాలూకాలకు మాత్రం కొద్దిగా సహాయం చేయటం జరిగింది నేను చెప్పవలసినవి చాలా ఉన్నప్పటికీ, టైమ్ లేదు. ఇంత వరకు సమయం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి నా అభివందనములు అర్పిస్తున్నాను. నేను రైజు చేసిన పాయింట్స్‌కు, అవసరమైతే రిపోర్టులు తెప్పించుకొని, సరైన జవాబు చెప్పవలసిందిగా కోరుతూ ప్రభుత్వ పరిపాలనలోని లోటుపాట్లను సరి దిద్దుకొంటారని ఆశిస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ కె ముత్యంరెడ్డి (నిర్మల్) :—అధ్యక్షా, మన ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు Surplus Budget అని, ఇక మీదట ఏ పన్నులు విధించబోము అనే ధోరణిలో బడ్జెటు ప్రసంగము చేశారు. వారు చేసిన ప్రసంగము మైనస్ ప్లస్సు గాను, ప్లస్సు మైనస్‌గాను నిరూపించేదిగా ఈ బడ్జెటు రుజువు చేస్తున్నది. Surplus Budget అని పేరు పెట్టి రాష్ట్రములో అందులో ముఖ్యముగా తెలంగాణా ప్రాంతములో చేయవలసిన పనులు ఏమీ చేయలేదు. ద్వితీయ పంచవర ప్రణాళికలో జరుపవలసిన పనులకు అన్నీ ఆటంకములు చూపించారు. వారి ప్రసంగములో తెలంగాణాలో పనులన్నీ పూర్తిఅయినవనీ, ఇక ఏలాంటి ఖర్చులు చేయటానికి వీలు లేనట్లు నిరూపించారు పన్నులువేయ దలచలేదు అని చెప్పినా వారికి కావలసిన సొమ్మును సంపాదించుకోటానికి ఇంతవరకు ఎన్నో బిల్లులు ప్రవేశ పెట్టారు. ఈ సంపాదనకు హద్దులున్నట్లు కన్పించదు. మిగిలినవి ఏవైనాఉంటే, అవికూడ కొద్ది రోజులలో పూర్తిచేసుకోగలరు. మొత్తము మీద Surplus Budget అని చూపించి వ్యయమునకు హద్దులు ఉండవచ్చునని అన్నారు. మనము పరాయి ప్రభుత్వము చేతిలో పడి అతికటినమైన దురాచారములకు లోనైనాము. అలాంటి ప్రభుత్వాన్ని తొలగించి, మన ప్రజానీకానికి కలిగిన నిర్బంధ వాతావరణమును పోగొట్టి , మన దేశ పురోభివృద్ధికి తోడ్పడగలమని చెప్పిన మాటలు నీటిలోని మూటలు గా అయినది. Administration లో మార్పుతెస్తామనిచెప్పారు. కానిఅలాంటిది ఏమీకనబడదు. ప్రస్తుత విద్యా విధానము దేశము పురోగమింపచేయజాలదని, నూతన విద్యా విధానము ప్రవేశ పెట్టుతామని చెప్పిన మాటలు డంబాలు అయినవి. సమాజాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తలపెట్టిన కార్య క్రమములుసామాన్య ప్రజానీకానికి ఏమాత్రము అనుకూలముగ నుండజాలవు. అవి అన్నియు ఊహలు. ఆ ఊహలన్నియు గాలిమేడలు అయినవి. ప్రభుత్వ కార్యకలాపముల నిర్వాహణలో ఎక్కువగ పార్టీ పక్షపాతము కనబడుతున్నది. అందులో గ్రూపు మెజారిటీ తమ చేతిలోఉన్నదని, అధికారమును అతిశోచనీయముగా చలాయించడము ప్రత్యక్షనిదర్శనముగఉన్నది. తెలంగాణా అని, ఆంధ్ర అని ప్రాంతీయాభిమానముతో ఉద్యోగస్థుల విషయములో integration అనే పేరుతో transfers, appointments, promotions పక్షపాతముతో జరపబడుచున్నవి. Government fund కేటాయింపు, Development కార్యకలాపములు విద్యాకేంద్రముల స్థాపన, హాస్పిటల్సు స్థాపన, రోడ్లనిర్మాణము, విద్యుచ్ఛక్తిసరఫరా, యివి అన్నీ కూడా తమవైపుననే జరుపుకుంటున్నారు. తెలంగాణా ప్రజలయందు ఎంతో సానుభూతి చూపించుతున్నట్లుగా మాట్లాడడము, ఆచరణలో మాత్రము సున్న అన్నట్లు నిరూపణ అగుచున్నది. ఇలాంటి పనుల వల్ల తెలంగాణాలో చిచ్చు పెట్టినట్లు అనుకోవలసివస్తున్నది. ఆ చిచ్చు తెలంగాణా ప్రాంతములో పలుచోట్లకు రగులుచున్నది. ఈ చిచ్చు తెలంగాణా ప్రాంతమంతయు వ్యాపించునేమో నన్న భయము కలుగుతున్నదని ప్రభుత్వానికి తెలియజేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri Gopalrao Ekbote **(High Court):** Mr. Speaker, Sir, last year when I spoke on the budget, I had made certain observations regarding the policies which were evident from the budget After going through the revised estimate, I think I was very much justified in making those observations. I do not find, after going through the papers supplied to us, that there is any reason to paint last year's picture so darkly nor is there any special reason to be cheerful in the next financial year. If we examine the budget of the two regions put separately by the Finance Minister, this conclusion will be very much justified.

Take the case of Andhra. The position of Andhra continues to be unsatisfactory. The ways and means position of the Andhra Region is not only unsatisfactory but should cause anxiety to any Government. Public debt is heavy, heavy interest is paid annually and the budget continues to be deficit It is wrong to state that as far as the Andhra region is concerned the budget is surplus. The budget position in the Andhra region also continues to be deficit. When we look at the last 12 months, the only step which the Government took to improve the position in the Andhra region is the imposition of two taxes which brought the Government an amount of nearly a crore of rupees, but no significant step was taken to improve the ways and means position of Andhra. Last year, an attempt was made, to get over the difficulty temporarily, to transfering the securities belong to the Telangana region. I had objected to it last year for obvious economic and financial reasons I still feel that though we may get over the difficulty by disposing of the securities belonging to the Telangana region, at the same time being it does however affect the ways and means position of Telangana which happens to be satisfactory, and that it does not improve in any manner the ways and means position of Andhra. We have, therefore, to seek out some independent steps some bold and courageous steps not only to improve the ways and means position of Andhra but to arrest the tendency which I find in the last two years—I may say last few years — in the Andhra region to spend much more than what is provided for in the budget. That tendency must be arrested and the monies should be used within the sanctioned amounts. If these steps are taken, I am quite confident that independently we can improve the financial and economic position in the Andnra region without affecting the ways and means position of Telangana.

Now coming to the fiscal position of Telangana I had already observed last year that though the ways and means position of Telanga-

na may not be very satisfactory, it is certainly not bad, The only unfortunate thing is that the ways and means position of Telangana has not been properly and advantangeously used to improve the economic security in Telangana. During the last one year we find that the ways and means position of Telangana, inspite of being quite satisfactory, has not been utilised for improving or giving more amenities to the region of Telangana. Last year I had also made an observation that though the figures tried to make out that Telangana was a deficit region, the method adopted in computing those figures was not a correct one. Telangana is a surplus area. This conclusion has been justified by the revised estimates. Even this year, the Telangana region has been shown to be a surplus region. Last year, I had stated that the ways and means position was not taken advantage of to improve the conditions or for giving economic security to the Telangana people by providing more amounts for the nation-building activities which are so much lacking in the Telangana region. This year also we find that though the budget is shown to be surplus in the Telangana region, the amounts allotted to different nation-building departments compare very unfavourably. These are the two points which I would particularly like to place before the house and I would again urge upon the Finance Minister that instead of thinking in terms of depleting the ways and means position of Telangana for the purpose of getting over some transitional difficulties, independent ways should be sought out to improve the ways and means position of Andhra and the ways and means position of Telangana should be advantageously used to further the case of Telangana.

Now, coming to the speech of the Finance Minister, last year also I had made an observation that it is significantly silent on many of the important and burning questions facing the Andhra Pradesh State. This year also it is conspicuously silent wlth regard to the very many important questions which the Government should grapple and in regard to which the Government should find some solutions and place them before the House. Last year I had referred to land reforms, nationalisation of road transport, prohibition and industrialisation of Andhra Pradesh. These are the four questions to which I attach the greatest importance, but I am very sorry to find that even this budget does not make a mention of any one of these problems. On the other hand, I find that a few months before, an ordinance was issued, as far as land reforms are concerned, asking for certain statistics from the landholder themselves. What is the result of that ordinance? At the worst or at the best it amounted to a statutory notice to the landholders to either

partition the land between their own family members or otherwise dispose them of. Our past experience has shown that hundreds of thousands of acres had been either partitioned between the members of the family or transferred or sold away to other members with the obvious consequence that when the land reforms are brought, not an inch of land would be available to be distributed to the landless. If that is the intention of the Ordinance, I think the land reforms about which we talk so much, will be of little use. Now, if any further delay is caused in bringing those land reforms, the purpose or the intention of bringing in such progressive legislation will get frustrated. I would therefore urge again that if the silence or omission of any reference to these four important problems which are facing the people in Andhra Pradesh means, like last year, that they will not be tackled in the next financial year, then the House has to calmly think over it and pursue these matters further and pursuade the Government to take up seriously the question of land reforms, the question of industrialisation, the question of prohibition and the question of nationalisation of road transport.

I had also made an observation last year that a separate demand in regard to local administration should be constituted. Here also I find that the Government is not responsive and it is depriving the entire House which is a superior body to discuss local administration which is a very important aspect of our democratic country today. Not only that .....

Sri P. Sundarayya . There is a separate demand—for local administration Demand No. 36.

Sri Gopalrao Ekbote: Then, I am sorry.

Under the Corporations Act, a provision exists that the annual statements of accounts and reports of both the corporations of Hyderabad and Secunderabad should be submitted to the House.

That also provides an opportunity to this House to discuss these two important important corporations of Hyderabad, but no reports are placed on the Table of the House. On the other hand. I find the unwarranted interference of the Government in the most ordinary day-to day working of these two Corporations.

Sir, I would like to bring to the notice of this House at least two cases of interference by Government, if I am correct, in the affairs of the Hyderabad Municipal Corporation and the Secundera-

bad Municipal Corporation. We are all aware that the All-India Local Bodies Conference is an organisation which represents various local bodies in India and it is a very powerful organisation which lays down certain broad principles in order to bring about uniformity in the sphere of local administration. The Hyderabad Municipal Corporation and several other local bodies in the former Hyderabad State were members of the All-India Local Bodies Conference. They used to attend the conferences, draw certain fresh ideas from these conferences, come back with fresh and renewed vigour and implement the recommendations or decisions arrived at there with the result that these local bodies were definitely showing improvement in their day-to-day working. But this time, it is really suprising for those who believe, in decentralised democracy, that suddenly the Government gave a directive to all the local bodies not to send their delegates to this All India Local Bodies Conference. I do not know the reasons for such a directive, whether they are personal or impersonal, but I was simply amazed that though the new Corporations Act did not authorise Government to give such directives, a directive was definitely given. I feel that the Corporations and the Local Bodies were very much justified in disregarding the directive, as it was not only against the provisions of law but also against the principles on which we are working. We believe in a decentralised democracy, we believe in the autonomous functioning of the local bodies and we also believe that the Government, whatever may be its intentions, should abhor interfering in the functioning of the local bodies. The local bodies are quite competent to take their decisions. I am at a loss to understand why the local bodies should not be given power to choose their representatives to attend the Local Bodies Conference. As a former Local Administration Minister, I have myself attended every such Conference. By attending these conferences we get very many new ideas and when we come back we do implement them. I therefore feel that not only is this intereference unwarranted, but that when it was disregarded by the local bodies, an explanation is asked from the Corporations as to why that particular resolution should not be suspended and that the expenses which the members had incurred should be stopped from being paid to them, which was most unjustified. I am really surprised at the way in which the Government behaved in these very small and insignificant matters. On the other hand, we expect that the Government would give every encouragment for these bodies to attend this All-India Local Bodies Conference. Not only that may be on account of this or due to some other reason, Officers are appointed to go into the various actions of the Municipal Corporation of Hyderabad.Another notice or

questionnaire was issued to the Secunderabad Corporatoration for giving replies. I do not wish to touch upon this discriminatory treatment meted out to the local bodies, but I would certainly like to point out that the Corporations, whose members are elected on the principle of adult franchise and are based on the principle of autonomy, should be allowed to work more democratically and more autonomously.

Now coming to the elections of the municipal bodies, which are due since many years, both in the Telangana region and in the Andhra region, these have not been held..

The Bell Was Rung

Sri Gopalrao Ekbote: I would request you to give me 20 minutes. You were kind enough to give 20 minutes to an ex-Minister the other day.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం—జనరల్) :— అధ్యక్షా, Ex-Ministers మాట్లాడడానికి 20 నిమిషాలు ఇస్తున్నారు. అయితే అట్టి అవకాశం senior members కు కూడా కలుగ జేస్తారా?

Mr. Speaker: —Administrative experience is very important Hon. Member Sri Gopalrao Ekbote may proceed.

Sri Gopalrao Ekbote:—I, therefore, feel that the interference of the Government in the affairs of the local bodies should stop. The local bodies should be encouraged to attend the All-India Local Bodies Conference and to improve the working of these Bodies. Interference in their budgets should also stop and elections to the various municipalities which are long overdue should be held.

Now, coming to Education, I find from the figures supplied to us that last year in Telangana 25 per cent of the revenue was provided for, but actually only 20 per cent. was spent. This year, inspite of the fact that the revenue has gone up by nearly 4 or 5 crores of rupees, the budget provision for Education has been brought down to 20 per cent. Last year when 25 per cent was provided, only 20 per cent. expenditure was booked. I know if the same method is followed this year, *i.e.* after providing 20 per cent., if only 15 per cent. is spent, in the matter of education, the backward area of Telangana would naturally suffer. Not only that , there are some other problems with regard to education, which I would like to bring to the notice of this House.

We are a surplus area as far as the budget provision is concerned. New schemes could have been taken up apart from the planned schemes. Last year we are told from the papers supplied to us that even the planned

schemes in Education could not be completed for reasons best known to the Department, but this year, no new schemes are being taken up. When we look to the budget where new schemes are provided, we find that Rs. 235,000 have been allotted for new schemes in Andhra, but only one new scheme, that too of upgrading a primary school to a middle school involving Rs 3,100 was provided in respect of Telangana. When last year certain amount was provided and some of that amount lapsed, the Education Department should have come forward courageously in bringing new schemes this year and thus extablish a method by which we can give increased educational facilities to the people of Telangana. On the other hand, it is surprising to find that the educational grants of several institutions are cut down. For example, the Hyderabad Rajya Hindi Prachar Sabha which was being given a grant of Rs. 18,000 annually is being given only Rs 10,000 now. The grant to the Marathwada Sahitya Praishad and the grants of several other educatonal literary and institutions are also cut down. I do not know the reasons for cutting down these grants. Library grants are also being cut down. Further, the grants are not being paid in time ; they have been paid only in January or February of this year If this is the method adopted as far as colleges, library, literary and other educations are concerned, then showing a surplus budget or some savings in expenditure cannot be a matter of pride to any Government.

I therefore request the Finance Minister to review the position from this point of view of the education and liberally continue to grant, particularly in Telangana because we are committed to it for another 5 years we must see that the grants which the educational institutions were receiving irrespective of whatever language they belong should continue to get. I would like to go a step further and say that they are all infant institutions, particularly the Colleges that we have started in the Districts, and they must be fostered and helped and brought up to an efficient level.

A demand for a Centrally sponsored Engineering College at Warangal is very legitimate. The former Hyderabad Government has supported it and I am quite confident that the demand, which is backed by several Hon. Members and which is supported by the students, will be given sympathetic consideration by the Government by establishing at Warangal a Centrally sponsored Engineering College.

With regard to Library movement, I want to bring to the notice of the House that in spite of the fact that the Library Act exists in both

the regions of Andhra and Telangana and in spite of the fact that for the last two years we have been collecting Library cess in Telangana regions, no steps have so far been taken to establish the libraries in the District, with the result that the Library Act has practically remained a dead letter and in practice we do not find that the Library movement is getting any roots in Telangana.

With regard to the History of Freedom Movement in Hyderabad, we had constituted a Committee and as far as the former Hyderabad State was concerned we had prepared three volumes and brought history up to 1920 Only two volumes from 1920 to 1948 remain to be published. I had requested the Education Minister to contiune the scholars to finish the job which the former Hyderabad Government hasd taken. I am glad the Andhra Pradesh has constituted a new Committee and bifurcated the task of writing a separate history for Andhra region and complete the task of the former Hyderabad State which is left unfinished. But one thing I want to point out, that while the researcn scholars who were working in Telangana were discontinued from October 1957, every facility is being provided for the other Committee which is working in the Andhra region. I think when the task is unfinished and only two volumes remain to be published in the former Hyderabad State, let the Government be generous to continue the scholars to do the job.

One thing I would like to refer and that is with regard to the scales of pay of the teachers. I am glad that the Finance Minister at least, as far as the education is concerned, referred in one paragraph to those 34 lakhs which he intends to give in the Andhra region to those unfortunate teachers who are drawing very insignificant and meagre salaries. The pay scales of the two regions as far as primary and second ary teachers are concerned, are admittedly very poor and they deserve to be increased. Instead of giving an adhoc grant, I think a Committee should be appointed to go into the pay scales, and, as has been suggested by successing committees and commissions as well as in the Report of the Central Pay Commission the Central Advising Board of Education and the Khare Committee their pay scales should be increased.

These are the few suggestions which I wanted to make with regard to the Education and Local Government.

With regard to the Judiciary, I will just refer to one point and conclude my speech. We are aware that the Advocates in the former Hyderabad State were allowed to appear in all the subordinate courts. We never had any practice of registering the advocates in a particular

district. It was assured before the States Reorganisation Act that this privilege or right of theirs of appearing in any court in the districts would be preserved. But it was a surprise that the Government had formulated rules cutting down this privilege and confining the Advocates, the 1st Grade to 3 Districts, 2nd Grade Advocates to two Districts and third Grade Advocates to certain Courts. This created very anamolous positions and I am quite sure the Law Minister will go into it and remove the difficulties of Advocates and litigant public also. I wish to point out that the litigation which is already less here in Hyderabad should not be hampered in a way which will affect the administration of justice. Thank you Sir.

శ్రీ ఎం. వెంకటరాజా (బాపట్ల) :— అధ్యక్షా, ఈ సంవత్సరము మన ఆర్థికశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ బడ్జెటును మన మంతా పూర్తిగా హర్షించి ఆమోదించవలసి ఉన్నది. గత సంవత్సరం deficit బడ్జెటును ప్రవేశ పెట్టినప్పుడు విమర్శ తప్పలేదు. ఈ సంవత్సరం surplus చూపినా విమర్శ తప్పలేదు. ఇది ప్రజా స్వామ్యంలో సహజంగా కనబడుచున్నది అందువల్ల విమర్శించుటకు ముందు, మనము గూడా ఒకప్పుడు ప్రభుత్వంలో ఉంటామనే విషయం జ్ఞాపకముంచుకుంటే కొంచెం సక్రమమైన విమర్శచేయుటకు వీలౌతుంది. అత్తగారుకూడ ఒకప్పుడు కష్టాలు పడ్డ కోడలే కష్టాలు పడినప్పుడే ఆ విషయం తెలిసివస్తుంది. ఇతర పార్టీల వారు ముఖ్యంగా కమ్యూనిస్టు సోదరులు బడ్జెటును అతిగా విమర్శించారు. కమ్యూనిస్టులు గూడ ఈ దేశంలో పరిపాలన చేస్తారనే విషయం కేరళలో అధికారం లోకి వచ్చిన తరువాత తేలిపోయింది. ఇంతకు మునుపు ఏ విధంగా వారు విమర్శించేవారో ఇప్పుడు కేరళలో కాంగ్రెసు ఇతరపార్టీలవారు విమర్శిస్తుంటే అది సక్రమమైన విమర్శగాలేదని వారుచెప్పుచున్నారు. కేరళలో ఈమధ్య విద్యార్థులమీద లాటీచార్జీలు భాష్పవాయు ప్రయోగంచేయడంపై టీచర్లుతమజీతములు ఎక్కువచేయలేదని చేసిన ఆందోళనపై భూమిసంపకం విషయంలో అక్రమాలు జరుగుతున్నాయనేవిషయం పై లేకభూమినిపంచే కమిటీలలో తమపార్టీవారినేఎక్కువమందిని వేసుకున్నారనే దానిపై వచ్చినఆరోపణలన్నింటికీ ఏవిధంగా ఆ ప్రభుత్వంవారు సమాధానాలు ఇస్తున్నారో ఇక్కడగూడ ప్రభుత్వంవారిపై వచ్చే ఆరోపణలన్నింటికీ అదేసమాధానం ఇస్తున్నారు. అలాగే ప్రభుత్వపార్టీలో ఉండి విమర్శించినవారు కూడా ఒకప్పుడు ప్రభుత్వంలో ఉన్నారు మరల ప్రభుత్వంలోకిరావచ్చును. అదే ప్రయత్నాలు చేస్తుంటాము. అదికూడన్యాయమైనకోరికే. రష్యావగైరా ఒకేపార్టీ ప్రభుత్వం ఉన్నచోట్లగూడ అనేకమార్పులు జరుగుతున్నాయి. అదివరకు చేస్తున్నవారికంటే ఎక్కువగాచేయుటకు తామునమ్మినసిద్ధాంతమును అతిత్వరలో అమలుజరుపుటకు ఎవరుఏమార్పులను కోరినా ఎట్టిఅభ్యంతరము ఉండదు. చరిత్రగూడ అదేచెప్పుచున్నది. కాని అలా అధికారంలోకి రావాలని చేసే ప్రయత్నాలు క్రమమైనపద్ధతిలో సక్రమంగావుండాలి.

[*Sri. Ranganadham Modaliar Occupied the chair*]

దేశంలోని ప్రజలను ఏవిధంగాను రెచ్చగొట్టకుండ ఒకసిద్ధాంతంమీద ఆధారపడాలి. అధికారంలోవున్నవారిని వ్యతిరేకంగా ఉన్నవారు విమర్శించే విషయంలో కూడ జాగ్రత్తగా విమర్శించవలసివుంటుంది. మొన్న, ఈవేళా, చాలా మంది తెలంగాణా సభ్యులు మాట్లాడి నారు. కాని అందులో పస ఏమిలేదు. ప్రతివారు ఆంధ్ర ప్రాంతములోను, తెలంగాణాలోను ఒకేరకంగా ఖర్చు చేయాలంటున్నారు. ఆంధ్ర ప్రాంతంలో రెండు కోట్ల జనాభా ఉంటే తెలంగాణాలో ఒక కోటి మాత్రమే ఉన్నది. సమానంగా బడ్జెటు ఖర్చుచేసినా మాకేమీ అభ్యంతరం లేదు.లేక ఆంధ్రలో అభివృద్ధి పనులను 5,10 సంవత్సరాలు ఆపివేసి

ఇక్కడ ఖర్చుచేసినా మాకెట్టి అభ్యంతరం లేదు. ఆంధ్రలో ఉన్నవారు, రాయలసీమ, తెలంగాణాలో ఉన్నవారంతా ఆంధ్రులే వెనుకబడి ఉన్నవారిని వదరి ముందున్న వారు వెళ్ళలేరు వారికొరకు ఎదురు చూస్తూ కూర్చోవలసిందే. ఈ నగ్నసత్యమును ఎవ్వరు కాదనలేరు. గుంటూరు జిల్లాలో వున్నన్ని schools మొత్తం తెలంగాణాలో లేవని, గుంటూరు జిల్లా పొందినంత అభివృద్ధి తెలంగాణాలో ఎక్కడ జరుగలేదని గౌరవ సభ్యులు కొందరు చెప్పారు. గుంటూరు జిల్లా అభివృద్ధి పొందిన మాట నిజమే. అక్కడ వందల కొలది schools వున్నాయి కాలేజీలు వున్నాయి. కోట్ల రూపాయలను అక్కడి స్కీముల కొరకు ఖర్చు పెడుతున్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 150 కోట్లు ఖర్చు పెడు తున్నారు ఈ ప్రాజెక్టువల్ల గుంటూరు జిల్లా పొందే లాభము మరి ఏ జిల్లాలకు లభించదు. దాదాపు 9 లక్షల ఎకరాల భూమి కొత్తగా సాగులోనికి వస్తుంది. అభివృద్ధి అయ్యే ప్రాంతమును అభివృద్ధి కాకుండా ఆపాలని యత్నించినా ఆగదు schools పెట్టుటకు అక్కడి ప్రజలు లక్షలకొలది డబ్బును దానముగా ఇచ్చారు అందువల్ల అక్కడ అన్ని schools ఏర్పడినవి కాని ప్రభుత్వము చూపిన ప్రత్యేక శ్రద్ధ వల్లకాదు అక్కడ దాన ధర్మములు చేసేవారు ఎక్కువగా వున్నారు కనుకనే ఆ ప్రాంతము అభివృద్ధి పొందినది పంచవర్ష ప్రణాళికలు వచ్చిన పిదప ప్రజలపై కొంతభారము పడినది. వారు కొంత ధనమును ఇవ్వాలి. శ్రమదానమును చేయాలి. అలా రెండూ లభిస్తే అక్కడ అభివృద్ధి అయ్యే మాట వాస్తవమే. తెలంగాణాకు ప్రత్యేకమైన హక్కులు కావాలని కోరవచ్చు. తెలంగాణా అభివృద్ధికి ఎక్కువ డబ్బును ఖర్చు చేసుకోవచ్చు. ఇదివరకు రాయలసీమవారికి కూడా ఇటువంటి ఆపోహ ఉండేది. రాయలసీమవారే ముఖ్య మంత్రిగా వుండి, ఆ ప్రాంతమును అభివృద్ధి పరచి ప్రజలకు గల ఆపోహను పోగొట్టారు. వారు అన్ని విధములుగానూ అన్ని ప్రాంతములను అభివృద్ధిలోనికి తీసుకువచ్చారు. ఆ విషయములో ఎవరు ఎటువంటి ఆపోహపడినా అది అన్యాయమే అవుతుంది. వెనుకపడిన ప్రాంతమునుండి వచ్చినవారు ఆ ప్రాంతమును అభివృద్ధి చేశారు. అలాగే ఈ ప్రాంతమును కూడా అభివృద్ధి చేస్తారు. దాని విషయములో అభిప్రాయ భేదములు వుండ కూడదు. అనేక సంవత్సరాలు ఈ ప్రాంతము నవాబుల పాలనలో వుంది. మేము బ్రిటిష్ పాలనలో ఉన్నాము. మనందరకు అవిపోయినది. ఇప్పుడు మనలనందరను నౌఖరి షాపిలో ఎవరు పెట్టలేరని నేను మనవిచేస్తున్నాను.

దేశంలో లక్షలాది వ్యవసాయకూలీలు ఉన్నారు. బుడబుక్కల, ఎరుకల, ఏనాది మొదలైన వెనుక బడిన జాతుల వారున్నారు. వారికి ఒక్క పూటకూడ తిండిలేదు. ఎంగిలి ఆకులలోవి మెతుకులను ఏరుకొని తింటూ బ్రతుకుతున్నారు. ఉండటానికి ఇండ్లు లేవు కట్టుకోటానికి గుడ్డలు లేవు. వారి గురించి ఆలోచించే వారేలేరు. వారికి సహాయపడే వారులేరు . ఇటువంటి బీదవారినుండి వసూలు చేసే కోట్ల కొలది డబ్బును పట్టణాలలో వారికి ఉద్యోగస్తులకే ఖర్చు పెట్టటం జరుగుతోంది. ఈ బడ్జెటులో 30 లక్షల రూపాయలను టీచర్సుకు కేటాయించారు. గ్రామోద్యోగులకు 15 లక్షలను ఎక్కువ చేశారు. ప్రజల నుండి శిస్తు రూపములో వసూలు చేసే డబ్బులో ఎక్కువ భాగమును ఉద్యోగులకు వినియోగించటం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. క్రిందటి సంవత్సరమే ఆర్థిక మంత్రిగారిని ప్రజలు నిందించారు. ఆయనను చూస్తేనే పన్నులు పెంచే మంత్రివచ్చారు అని ప్రజలు అంటున్నారు. ఆంధ్రదేశములో ఎక్కువ లోటు వుండ వచ్చు. గత రెండు మూడు సంవత్సరాలలో అక్కడ ఇరిగేషన్ స్కీములను ప్రారంభించారు. వాటికొరకు ఈ సంవత్సరం డబ్బు ఖర్చు పెట్టవలసి వుంది. వచ్చే సంవత్సరం డబ్బును యిక ఖర్చు పెట్ట నక్కరలేదు. దానిలో ఆంధ్రలో కూడా సర్ప్లస్‌బడ్జెటురావటానికి అవకాశమువుంది. ఇప్పుడు తెలంగాణాలో సర్ప్లస్ బడ్జెటువుంటే దానిలో 1 కోటి ఆంధ్రప్రాంతములో ఖర్చుచేసినా, వచ్చే సంవత్సరంలో

ఆంధ్రలో మిగిలే డబ్బును తెలంగాణాలో ఖర్చు చేసుకోవచ్చును. ఇప్పుడు 1 కోటిని ఆంధ్రలో ఖర్చు పెడు తున్నారని, దానివల్ల తెలంగాణా వారికి ఏవో అన్యాయాలు అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాలు తెలంగాణా ప్రజలను పీడిస్తున్నాయి. "భక్షిస్తున్నారు" అని ప్రచారం చేయటం న్యాయం కాదు. ధర్మం కాదు అందరము తెలుగువారమే పూర్వపు రాజుల స్వార్థం కోసం మన మందరము చీలి, ఈ నాటికి కలుసు కోగలిగాము. ఏవైనా పొరబాట్లు వుంటే సర్దుకోవచ్చు కాని ఎవరైనా ఈ విధమైన ప్రచారము చేసి అధికారము లోనికి రావాలని ప్రయత్నిస్తే వారు భంగపడలారని మనవి చేస్తున్నాను సర్కార్ జిల్లాలో కూడా విశాఖ పట్టణం రెండు జిల్లాలు చాలా వెనుక బడివున్నాయి. సర్కార్ జిల్లాలలో ముందుకు పోయిన కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో కూడా 50% ప్రజలు వెనుకబడి వున్నారు. అక్కడ గ్రామాల వారికి సరైన ఇండ్ల వసతికాని, తిండి, బట్టవసతి కాని, లేవు. బ్రిటిష్ వారు అనేక సంవత్సరములు పాలించి ఈ ప్రాంతములో బీడుగా స్మశాన వాటికగా చేసివెళ్ళారు. ఆంధ్ర ప్రాంతములో కూడా చాలా ప్రాంతములు వెనుకబడి యున్నవి అనేక సంవత్సరములు మనమంతా కలిసి సమిష్టిగా కృషిచేస్తేగాని ఈ ప్రాంతములు అభివృద్ధికావు. దీనికి అన్ని పార్టీల వారు కలిసి కృషి చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఆర్థిక మంత్రిగారి త్యాగగుణమును మనమంతా నేర్చుకోవాలి. వారు పార్టీ నాయకులుగా వుండి కూడా ఎన్నికలలో భాగము తీసుకొని కూడా దానిని గురించిన ఫలితాలు, క్రోధాలు, ఈర్ష్యలు మనస్సులో పెట్టుకోకుండా ఇప్పుడు మూడు కోట్ల ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారిసేవ చేయాలని ఈ ఆర్థికశాఖను తీసుకొని కృషి చేస్తున్నారు. వారు అన్యథా ఆలోచించితే ఈ రాష్ట్రం అనేక చిక్కులకు లోనై ఉండేది. వారిని ఆదర్శంగా తీసుకొని అందరు కూడా రాష్ట్ర శ్రేయస్సుకు కృషిచేస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ యస్.వి.కె. ప్రసాద్ (చెన్నూరు):—అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు తమ దీర్ఘమైన బడ్జెట్టు ప్రసంగంలో—ఆంధ్రప్రదేశ్ యొక్క రెండవ పంచవర్ష ప్రణాళికను ముందుకు తీసుకొని పోవుటకు, దానిని అమలు జరుపుటకు కావలసిన ధనమును సేకరించుటకు కొన్ని పద్ధతులు సూచించారు. గత సంవత్సరం బడ్జెట్టులో చాలా లోటు ఏర్పడిందని, ఈ సంవత్సరం ఆ లోటు పూడిం దని మంచి పరిస్థితులు వస్తున్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు యే యే కార్యక్రమాలలో మనం ముందుకు పోసాగేము, వచ్చే సంవత్సరంలో యే, యే పనులు చేయవలసి యున్నది, వాటికి కావలసిన అంచనాలు, వివరాలు యీ సభముందు పెట్టలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక పెద్ద స్పుట్నిక్ లాంటిది అన్నారు ఈ స్పుట్నిక్ ప్రజల యొక్క జీవన ప్రమాణాలను ఎంత వరకు ముందుకు తీసుకొని పోగలదో వివరించలేదు. నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో యింత పని చేశామనిగాని, అభివృద్ధి కార్యక్రమాలలో యింత విజయం సాధించామనిగాని యెక్కడా చెప్పలేదు. గత సంవత్సరం బడ్జెట్టు ఉపన్యాసంలో గాని, ఈ సంవత్సర ఉపన్యాసంలో గాని— "డబ్బు కావాలి—పన్నులు వేయాలి," అన్న స్వరూపం తప్ప యింకొకటి కనుపించదు ఈ డబ్బు సంపాదించడానికి యే, యే ఆర్థిక విధానాలు అవలంభింపవలసి యున్నదీ, ఆ వచ్చిన డబ్బు సక్రమంగా ఖర్చు అవుతున్నది లేనిది మొదలైన వివరాలుకూడ ఈ సభకు అందించలేదు. ఆర్థిక మంత్రిగారు యిక మీదట నైనా యిటువంటి సత్సాంప్రదాయాలను అవలంభించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం పన్నులు ఏమీ వేయలేదని ఆర్థిక మంత్రిగారు బడ్జెట్టు ప్రసంగంలో చదివేరు ఇది యదార్థంగా పైకి కనుపించినా,—కొంచంలోతుగా పరిశీలించినట్లయితే Integration పేరుతో, ఒక చట్టం తరువాత యింకొక చట్టంతీసుకొని వచ్చి పన్నులు వేశారు. గత సంవత్సరం, ఆర్థిక మంత్రిగారు దేశ ఆర్థిక స్థితిని గురించి భయానకమైన చిత్రాన్ని

ఒకటి చిత్రించారు 5 కోట్ల 48 లక్షల రూపాయలు లోటు అని చెప్పారు. Central Finance Commission వారి రికమెండేషన్స్, వారి సూచనలు తెలిసి ఉండి కూడ ఈ విధముగా అతి భయంకరమైన పరిస్థితిని వారు సృష్టించారు. ఈ సంవత్సరం మిగులు చూపించి, ఆ మిగులుకు—Central grants, ఈ మధ్య క్రొత్తగా వేసిన పన్నుల వల్ల $2\frac{1}{2}$ కోట్లు వచ్చాయని కారణం చెప్పారు. నిజంగా వారు గడచిన సంవత్సరం అసెంబ్లీకి యిచ్చిన అంకెలు నమ్మతగినవేనా? లేక క్రొత్త పన్నులు వేయుటకు ఆ విధంగా చూపించారా? క్రొత్త పన్నులు వేయదలచుకొంటే అసెంబ్లీ చేత, ప్రజల చేత ఒప్పించి చేయాలిగాని, ఈ విధముగా చిత్రించుటలో ఉద్దేశ్యమేమిటో బోధపడడం లేదు. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకమైన పద్ధతని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం వేసిన పన్నులవల్ల దాదాపు 2 కోట్ల ఆదాయం వస్తుంది ఈ సంవత్సరం కూడా అనేక క్రొత్త చట్టాలు ఆమోదించడంవల్ల సేల్సు టాక్సు, మోటారు వెహికిల్స్, Court fee stamps, entertainment ల మీద పన్నులు పెంచేరు. ఇవన్నీ ఈ నెలలోనే అమలుకు తెచ్చేటట్లుగూడ చూస్తాం అని ఆర్థిక మంత్రిగారు అన్నారు. అసలు గతసంవత్సరమే పన్నుల భారంతో ప్రజలు కృంగియున్నారు. వీటివల్ల యింకా యెక్కువ భారము పడుతోంది. తెలంగాణాలో యిప్పటికే ఈ పన్నుల భారంతో, సతమత మవుతూంటే, మరల పెంచుతూన్నారు. ప్రజలు భూమి పన్నులు తగ్గించమని కోరుతే, "ఒక, కమిషన్‌ను వేస్తున్నాము" అంటున్నారు. కాని ఈ కమిషన్ ఎప్పుడు వస్తుందో తెలియదు. అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును తీసివేశారు. ఈ టాక్సు తీసివేయ వద్దని మేము ఆర్థిక మంత్రికి, వ్యవసాయ మంత్రికి విజ్ఞప్తి చేశాము. ఈ టాక్సు వల్ల అదనంగా ఆదాయం వస్తుందని చెప్పినప్పటికి కూడ వారు వినలేదు. నిన్నటి పత్రికలలో చూచినట్లయితే, మదరాసు ఆర్థిక మంత్రి యిదే టాక్సును, క్రొత్తగా ప్రవేశ పెట్టేరు దీనివల్ల 70 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని తమ బడ్జెట్టు ప్రసంగంలో వివరించారు అదే విధముగా మనకు కూడ వచ్చేదికదా! సమిష్టి మద్రాసు రాష్ట్ర సాంప్రదాయాలను తీసుకోవాలని ఆర్థిక మంత్రిగారు అంటారు. కాని యిటువంటివి మాత్రం తీసుకోరు. పన్నులు ఎవరైతే చెల్లించుకోలేరో వారి మీద యింకా అధికంగా వేయడం, చెల్లించుకోగల స్థోమతు ఉన్నవారిపై, పన్నులు వేయక పోవడం—ఈ ప్రభుత్వం పద్ధతిగా కనుపిస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు మనకు 170 కోట్ల రూపాయల ప్లాను ఉన్నది. మనం యింతవరకు సాధించిన విషయాలను బట్టి చూస్తే మొదటి రెండు సంవత్సరాలలోనూ, బడ్జెట్టులో చూపిన దానికంటే చాలతక్కువ ఖర్చు అయినది.

ఈ సంవత్సరం రూ. 30 కోట్లు ఖర్చు పెడతామంటున్నారు. ఇదే పద్ధతిలో దామాషాను ఎంత ఖర్చు పెడతారని లెక్కవేసినట్లయితే మొత్తం రూ. 82—83 కోట్ల కంటె ఖర్చు కాదు వచ్చే మూడు సంవత్సరాలలోను. మనం యింకా ఖర్చు పెట్టవలసిన మొత్తం రూ. 92—93 కోట్లు వుంది. యిది ఖర్చు పెట్టడానికి సాధ్యమయ్యేట్లు కన్పించడం లేదు. వచ్చే రెండు సంవత్సరాల్లోను చాలా కటినమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వుంటుందని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. ఎక్కువ పన్నులు వేయడానికి ఈ పథకాలను చూపిస్తున్నారే కాని వాటిని సరిగా ఆచరణలో పెట్టడం లేదు అందుచేత మనం వేసుకొన్న పథకాలను సకాలంలో పూర్తి చేయడానికి పూనుకోమని మనవిచేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం—జనరల్).—అధ్యక్షా, రెండు రోజుల క్రితం డాక్టర్ గోపాలరెడ్డిగారు 1958—59 బడ్జెట్‌ను మనముందు వుంచారు. పాపం గోపాలరెడ్డిగారు విషాదయోగంనుంచి తేరుకొన్నట్లు వుంది. ఈ నాడు శ్రీ కృష్ణపరమాత్మ ఏ రూపంలో నైనా వచ్చి తమకు

జ్ఞానయోగాన్ని కలుగ చేస్తారని వారుఆశించారు. కానీ వారికి అటువంటివి ఏవిధా కలుగచేయలేదు. ఎవరి ఆత్మ ప్రబోధం వల్లనోకాని వారే రివిజను ఎస్టిమేట్సును మన ముందు వుంచగలిగారు బకాయీలను మాఫీ చేయడం, క్షామ ప్రాంతాలలో పన్నుల వసూళ్లను వాయిదా వేయడం, వరదవల్ల నష్టపడిన ప్రాంతాలకు కొంత ఆర్థిక సహాయం చేయడంలాంటి ఇబ్బందులున్నప్పటికీ కూడా వారు ఈ మిగులు బడ్జెట్‌ను ధైర్యం తోనూ, స్థైర్యం తోనూ మన ముందు పెట్టారు ఇదిచాలా గర్వించవలసిన విషయం. అందుకు వారిని అభినందిస్తున్నాను. వారు ఈ budget ను ప్రవేశ పెడుతూ, తాను ఎనిమిది budgets present చేయడం మొదలుకొని, దేశ స్వాతంత్ర్యచరిత్రను, విశ్వరంగచరిత్రను, ఇంకా ఎన్నో విషయాలను చెప్పారు.

డాక్టర్ బి గోపాలరెడ్డి —ఈ విషయంలో మంత్రివర్గం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. అదీ కాక రెవిన్యూ మంత్రిగారు land reforms తేబోతున్నామని పదే, పదే చెప్పి వున్నారు. వివరాలు లేకుండాచెప్పి ప్రయోజనం లేదు గనుక, నేను ఆ విషయాన్ని ప్రస్తావించలేదు. కాబట్టి మన్నించాలి.

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ —Land reforms రావాలని వారు కూడా ఆదుర్దా కనపరుస్తున్నందుకు చాలా సంతోషం ప్రజలెంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారు. కాబట్టి కనీసం ఒక్క మాటైనా ఈ సంవత్సరంలో వారు చెప్పివుంటే సంతోషంగా వుండేది. అయినా ఫరవాలేదు. ప్రతి వారు land reforms వస్తాయనే ధైర్యంతో, పాటుపడి మన ప్రణాళికను జయప్రదం చేయమని కోరుతున్నాను వ్యవసాయ ఉత్పత్తిని మనం ఎంతైనా ఎక్కువ చేయవలసిన అవసరంవుంది కాబట్టి ఈ విషయంలో ఖర్చుకు ఏ మాత్రం వెనుదీయక అధికాహారోత్పత్తికి ప్రకృషి సలప వలసిందిగా కోరుతున్నాను. ఏ తరుగు బడ్జెట్లకు మనం భయపడుతున్నామో, ఏ Small Savings Compaign జయప్రదం కావాలనుకొంటున్నామో, ఈ రెండు సమస్యల పరిష్కారానికి వ్యవసాయోత్పత్తి ఎంతైనా పెరగవలసి వున్నది అది సాధించబడ్డ రోజునే ప్రజల చేతినిండా డబ్బు వుంటుంది. ఈ సమస్యలు అతి తేలికగా పరిష్కార మవుతాయి కాబట్టి ఆ వ్యవసాయోత్పత్తికి ఎక్కువగా వ్యయం చేయవలసిందని కోరుతున్నాను. లెనిన్ ఒక చోట "Cereals is the currency of all currencies" అని చెప్పాడు. దీని యొక్క ప్రాముఖ్యాన్ని మనం ఎంత మాత్రం విస్మరించరాదు. ఇది ప్రతి దేశంలోను, ప్రతి చోట, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ప్రముఖపాత్ర వహిస్తోంది. ప్రజల per capita income పెంచడానికి కూడా ఇది దోహదం చేస్తుంది. ఎక్కువ employment కు, thrift, social security మొదలైన వాటన్నిటికి కూడా ఈ వ్యవసాయోత్పత్తి సహాయం చేస్తుంది. ప్లానింగ్ కమిషన్ 1955 సంవత్సరంలో మన వ్యవసాయోత్పత్తిని రెట్టింపు చేయాలని సూచన చేసింది. దానికి రాష్ట్రాలన్నీ కూడా 40% మాత్రమే అధికం చేయ గలమన్నారు.

ఆంధ్రలో వ్యవసాయోత్పత్తిని చాలావరకు సాధించగలిగాము. దానితో సంతృప్తి పడితే లాభం లేదు. మనం వ్యవసాయోత్పత్తిని ఏ విధంగా అధికం చేసుకోగలమో World Bank Mission వారు కొన్ని సూచనలు చేశారు.

"Proper application of known techniques in conjunction with the possible expansion of irrigation and cultivated area could increase India's agricultural output four or five fold. By the time the new techniques have been evelved, a way will be open for further progress."

ఆ విధంగా మనం చేయగలిగితే మన వ్యవసాయోత్పత్తి 4—5 రెట్లు కూడా పెరుగుతుంది. కాబట్టి ఈ విషయానికి ఎక్కువ ప్రాముఖ్యమివ్వాలని కోరుతున్నాను. Community Development Schemes, N. E. S. Blocks మొదలైన వాటిని గురించి కొన్ని విమర్శలు వస్తున్నాయి. దీనిలో నిరుత్సాహ పరిస్థితి ఏమీలేదు. విమర్శించాలంటేను, కేవలం విమర్శ, విమర్శ కోసమైతేమా నేనేమీ చెప్పలేను. వాటియొక్క spirit ను అర్థం చేసుకోకుండ, వాటి స్వరూప నిర్వాహణను గురించి చర్చించడం, విమర్శించడం సరైన దృక్పథం కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ Communal Development, (N E. S)యొక్క వుద్దేశ్యాన్ని గ్రహించ కలిగితే, ఎవరూ, ఇలాంటి విమర్శలకు దిగరని భావిస్తున్నాను. మహాత్మాగాంధిజీ చెప్పినటువంటి గ్రామీణ ఆర్థికపునర్వ్యవస్థీకరణమనే ప్రాతిపదిక పైననే యివి తలపెట్ట బడ్డాయని నేను మనవి చేస్తున్నాను. గాంధిజీ ఒక చోట "I would say that if the village perishes, India would perish too, India will be no more India. The revival of the village is possible only when it is no more exploited. Therefore, we have to concentrate on the village being self-contained." అని చెప్పారు.

ఇదే Community Developments యొక్క, N.E.S. యొక్క వుద్దేశ్యం. Villages తమ స్వయం శక్తిపై నిలబడగలిగే టట్లు, Middle man, and indeginous bankers ద్వారా exploit కాకుండుటకు మనం co-operative societies ను ఏర్పాటు చేస్తున్నాము. యింకా ఈలాంటి సౌకర్యాల నెన్నిటినో మనం N. E. S. and Community Developments ద్వారా అందచేస్తున్నాము. ప్రజలు తమ బాధ్యతలను తాము గుర్తెరిగి, దేశ పునర్నిర్మాణానికి తమంత తాము సంసిద్ధులయ్యేలాగ చేయడమే ఈ N.E.S. and Community Development Blocks యొక్క ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాలు జయప్రదం కావడానికి యిక్కడున్న శాసన సభ్యులు అందరూ సహకరించాలని కోరుతున్నాను.

Small savings వసూళ్ల విషయంలో publicity కి ప్రభుత్వం ఎక్కువ అవకాశం కల్పించడం లేదు. village programmes లో రోజూ దీని విషయమై publicity చేసినట్లైతే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఇక ఈ administrative difficulties బూజు పట్టిన యంత్రాంగమని తూ. చ. తప్ప కుండా ఒప్పుకోవలసిందే. దీనిని ఎవ్వరూ కాదనలేరు. కమ్యూనిస్టు ప్రజాస్వామ్యము ద్వారా నిర్మించు కొన్నటువంటి Kerala లో కూడా దీనిని feel చేస్తూ ఉన్నారు. "దీని నిర్మూలనకు, ఏమీ చేయలేక పోతున్నామని" అచ్యుత మీనన్‌గారు, ఇక్కడ public meeting లో చెప్పారు. కాబట్టి దీనికి over come చెయ్యడానికి సర్వదా ప్రయత్నించాలి.

ఇక వికేంద్రీకరణ సూచనలు వస్తున్నాయి. "ప్రజల వికేంద్రీకరణ సందర్భంలో, అది సక్రమంగా కొనసాగాలంటే block committee లను పంచాయితీలను త్వరలో నెలకొల్పి ఆపరి పాలన ప్రజలకు అప్పగించినట్లైతే, వారు సక్రమంగా నిర్వహించగలరని నా దృఢసంకల్పము. British వారి పరిపాలనలో, భారతీయులు స్వంతంగా పరిపాలించుకోగలరా ? వారికి ఆ సమర్థత ఉన్నదా ? అన్న అనుమానం వారికి ఉండేది. కాని ఈ నాడు మనంతటమనం ఏ విధంగా పరిపాలన చేసుకో గలుగు

తున్నామో, అదే విధంగా అన్ని గ్రామాలలోనూ పంచాయితీలను నెలకొల్పి, అధికారాలను వికేంద్రీకరణ చేసి ఆ పరిపాలన వారికి అప్పగించితే సక్రమంగా నిర్వహించగలరని ఆశిస్తున్నాను.

తెలంగాణా విషయంలో ఏలాంటి అన్యాయంగాని, అక్రమముగాని, Exploitationగాని, అసంతృప్తిగాని, చెలరేగించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే ఒర్చుకునే శక్తి ఎవ్వరికి లేదని చెప్పక తప్పదు. ఆంధ్ర —తెలంగాణాలు ఒకటైన కారణంగా, అక్కడ ఉండే మంచిని సమన్వయించుకొని, అందరివలె మేముకూడ పురోగమించడానికి పాటుపడుతాము విద్యార్థుల హృదయాలలో ఏలాంటి విష బీజాలు నాటినప్పటికినీ ప్రాంతీయ దురభిమానాలు నాటినప్పటికినీ, services యొక్క, Loyalty ని, tamper చెయ్యడానికి ఏలాంటి ప్రయత్నం జరిగినా ఎన్నటికీ సహించబోము.

ఇక పన్నులు అనేది పాత పాటనే. శిథిలమైన మన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించు కోడానికి, పన్నుల రూపంలో ప్రజలను డబ్బు కోరడం తప్పా ? దీనికి ఒక ప్రచారమా ? ప్రభుత్వాన్ని, ప్రజలనూ, అల్లరి పెట్టడమే ముఖ్య ఉద్దేశ్యమా, ఇవన్నీ ఒకసారి మనసారా ఆలోచించాలని నా సోదరులకు మనవి చేస్తున్నాను. ఈ శ్రేయోరాజ్యంలో ఏలాంటి నీరస మనస్తత్వానికి తావులేదు. అందులోనూ, ఈ నాడు గోపాలరెడ్డిగారు మనకు ఆర్థిక మంత్రిగా ఉన్నారంటే మనం ఎంతో అదృష్టవంతులమని గర్వించక తప్పదు.

ఇక Nationalisation గురించి నేను ఎక్కువ ఏమీ చెప్పలేను. కాని, Bus accidents ఎక్కువగ జరుగుతున్న కారణంగా , ప్రభుత్వమే దీనిని సమర్థంగా నిర్వహించినట్లయితే ఈ లాంటి Accidents ను తొలగించ వచ్చునని ఆశిస్తున్నాను.

కావున మనము ఏ పార్టీకి చెందినవారమయినప్పటికినీ, ప్రజల క్షేమాన్ని, వారి సుఖాన్ని ధ్యేయంగా పెట్టుకున్నాము కాబట్టి, మన మందరము సహకరించి, మనప్రణాళికల విజయానికి దోహదం చెయ్యాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం (ఉయ్యూరు) :—అధ్యక్షా, మన ఆర్థిక మంత్రిగారు ఈ 58—59 సంవత్సరం బడ్జెట్టును మిగులు బడ్జెట్టుగా మనకు సమర్పించినందుకు చాల సంతోషం. కాని వ్యవసాయానికి సంబంధించినంతవరకు అన్ని ప్రాంతాలలో ప్రధానమైన మెట్టభూములున్నవి. కృష్ణా జిల్లాలో కూడ మెరక భూములు ఉన్న ప్రదేశాలు హెచ్చుగా ఉన్నాయి. ఆలాంటి చోట రైతులు ఏ కుంటలో ,చెరువులో త్రవ్వుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ విధంగా నూతులు , చెరువులు ఉన్నచోట్ల , వారు అదనంగా ఎక్కువ భూమినిసేద్యం చెయ్యడానికి Electricity ప్రధానంగా వారికి ఎంతో అవసరం. ఈ సంవత్సరం Budget లో Electricity విస్తరణకు ఎట్టి ప్రాముఖ్యం ఇవ్వలేదు. దీని విషయం లో ఈ సంవత్సరం మూడు కోట్ల 56 లక్షల రూపాయలు కేటాయించారని చూపించారు. ఇది చాల స్వల్పము. 1956—57 వ సంవత్సరంలో 9 కోట్ల రూపాయలు కేటాయింపు చూపించారు. కాని 1957—58 వ సంవత్సరంలో 6 కోట్ల 91 లక్షలు చూపించారు. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువగా అలాటుమెంటు చూపించ వలసిన పరిస్థితులలో, చాలతగ్గించారంటే,ముఖ్యంగా రైతాంగానికి ఎక్కువనష్టంకలుగుతున్నదని చెప్పక తప్పదు. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయ్యేటప్పటికి తల ఒక్కంటికి కనీసము 20యూనిట్లు వాడకానికి వస్తుందని, ఎప్పటికి అప్పుడు చెపుతూనే ఉన్నాము. 1956—57, 1957—58

సంవత్సరంలో, తెలంగాణాలో, ఏవో కొన్ని గ్రామాలలో ఈ Electricity విస్తరింప చేస్తే చెయ్యవచ్చు కాని ఆంధ్రలో లోగడ రెండు సంవత్సరాలనుంచి, ఈ విస్తరింప చేసే కార్యక్రమము ఎక్కడిది అక్కడ ఆగిపోయింది

మా కృష్ణా జిల్లాకు సంబంధించినంతవరకు, తిరువూరు, నూజివీడు, నందిగామ, తాలూకాలు ఎప్పుడూ కరువు ప్రాంతాలు గానే ఉంటూ ఉన్నాయి ముఖ్యంగా "నూజివీడు" తాలూకా విస్సన్న పేట ఫిర్కా చూస్తే అవిరెండూ చాలా కరువు ప్రదేశాలుగానే ఉంటున్నాయి దానికి సంబంధించిన విస్సన్న పేట ఫిర్కాలో కొంత భాగంలో, తిరువూరుకు సంబంధించిన కొంతభాగంలో ఎన్నో గ్రామాలలో నూతులు ఉన్నాయి.

ఒక్క మునునూరు, గోపవరం, గ్రామాలలోనే మూడు వందల నూతులు ఉన్నాయి. అదే విధంగా ఒక్కొక్క ఫిర్కాలో కనీసం వెయ్యి నూతులైనా ఉంటాయి. అటువంటి పరిస్థితులలో , గ్రామాలు బాగుపడాలన్నా రైతాంగం బాగుపడాలన్నా, వారిఆదాయం హెచ్చు కావాలన్నా, Electricity ని మాత్రం వారికి ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఈ సంవత్సరం బడ్జెట్టులో దీనికొరకు , ఇంత తక్కువ చూపించుట , చాల విచారకరమైన విషయం. ఇక రెండవ విషయం ఇరిగేషనుకు సంబంధించినది. బుడమేరు వరద నివారణ స్కీమును గురించి చెబుతూనే ఉన్నాము. ఈ వరద నివారణ స్కీముకు మూడు పద్ధతులు ఉన్నవి అంటు న్నారు. (1) డైవర్షను కెనాలు (2) ఫ్లడ్ బ్యాంకు (3) బుడమేరు రిజరువాయరు. ఈ రిజరువాయరు స్కీము వదలి పెట్టి డైవర్షను స్కీము, ఫ్లడ్ బ్యాంకు స్కీము అమలు చేస్తామని అంటున్నారు. టెక్నీషియన్లుకూడా ఈ మూడు స్కీముల ఏక కాలములో జరిపితేనే బుడమేరు వరద నివారణ స్కీముగా ఉంటుందని చెపుతూ ఉంటే ప్రభుత్వము వారువీలు లేదుఅంటున్నారు. కేంద్ర ప్రభుత్వంవారిని అడిగితే మీ రాష్ట్ర ప్రభుత్వం చెయ్యక పోతే మేము చెయ్యాలి అని అంటున్నారు. ఈ స్కీము అమలు జరిగితే బెటరుమెంటు టాక్సు రూపములోగాని, 2--3 కోట్ల రూపాయలు ఇస్తాము అని చెప్పినా అరణ్యరోదన ముగా ఉన్నది. ప్రభుత్వము వారు దీని విషయమై శ్రద్ధ పుచ్చుకొని ఏమీ చెయ్యకపోతే అక్కడి రైతులు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతవని మనవి చేస్తున్నాను.మూడవ విషయము బస్సు రూట్లు జాతీయకరణ. అది చెయ్యవద్దని ఎవరు అన్నరు చెయ్యవలసినదే. ఈవాడు తెలంగాణాలో ఉన్న పరిస్థితులను జాగ్ర త్తగా ఆలోచించవలెను. హైదరాబాదునుండి డైరెక్టుగా బెజవాడ కలవవలెనని లోగడ ముఖ్యమంత్రిగారు అన్నారు. అయితే ఇప్పుడు కార్పరేషను ఏర్పాటు చేసినారు. కర్నూలు, చిత్తూరు, అనంతపురం, విశాఖ పట్నం జిల్లాలలోఏర్పాటు చేయకూడదా ? అంటే కర్నూలుకు తుంగభద్ర కృష్ణా నదులు అడ్డము ఉన్న వని అన్నారు. హైదరాబాదునుంచి క్రిష్ణా జిల్లాకు డైరెక్టుగా వెళ్ళిపోవచ్చునని అన్నారు. ఈ వాడు చేసి నదిఏమిటి? బెజవాడ—బందరుకు 25 బస్సులు బెజవాడ—గుంటూరుకు 7 బస్సులువేసినారు. హైదరా బాదు నుండి డైరెక్టుగా వెళ్లడం ఏమైనది.జిల్లాలో ఏదో ఒక భాగములో బస్సులు నడవడమవేది జాతీయం చెయ్యడం ఎలాగు అవుతుంది ఇదేనా జాతీయం ? దీనికి కారణములు అనేకము ఉన్నవి. బస్సు జాతీయ కరణను గూర్చి ఈవాడుచెప్పే మాటలు ప్రభుత్వం ప్రెస్టేజి లోపము చేస్తున్నట్లు ఉన్నదిగాని ఆదాయము కోసముగాని, ప్రజల సౌకర్యము కోసము గాని కాదని మనవి చేస్తున్నాను.

విద్యా విషయములో ప్రాథమిక, సెకండరీ విద్య కొరకు 34, 43 లక్షలు కేటాయించినందులకు సంతోషమే. శ్రీకాకుళం, కృష్ణా జిల్లా, బెజవాడ పట్టణములో కొన్ని చోట్ల గవర్నమెంటు స్కేల్సు L. T. సెంకండరీ గ్రేడులకు అమలు పరచారు. మద్రాసు గవర్నమెంటులో గోపాలరెడ్డిగారు ఉన్నప్పుడే అమలు జరిపినారు. అయితే 1956 సంవత్సరం G O. ప్రకారము వాటిని రద్దు చేసినారు. యింత గాకుండా 1957 డిశంబరులో రికవరు చెయ్యమని ఆర్డరు జారీ చేసినారు పర్మనెంటు కాని L T టీచర్ల వద్దనుండి కూడా రికవరీ పెట్టినారు. ఇది చాలా అన్యాయము. వారికి ఈ నాడు తిండికి కూడా లేకుండా చేస్తున్నారు. కాబట్టి ఈ విషయము విద్య, ఆర్థిక, స్థానిక పరిపాలనా శాఖామాత్యులు ఆలోచించి వారివద్ద రికవరీ ఎంచాలనియు, లోగడ యిచ్చిన గవర్నమెంటు స్కేల్సు ఆపించాలని మనవి చేస్తున్నాను

వుయ్యూరుఫ్యాక్టరీకి సంబంధించిన రోడ్డు విషయము ఆలోచించవలెను. ఆ రోడ్ల కొరక టన్ను ఫ్యాక్టరీనుంచి టన్నుకు 5% పన్ను వసూలుచేసి ఆ డబ్బు వేరే పనుల జనరల్ ఫండ్సుకు వినియోగించారు. రోడ్లు బాగుచేయుటకు జిల్లా బోర్డు వద్ద డబ్బు లేదంటున్నారు. మంత్రిగారు దాని విషయమై ఆలోచించవలెను.

ఇక బ్లాకు డెవలపుమెంటులలో చాలా అన్యాయములు జరుగుచున్నవి. ప్లానింగు మంత్రిగారికి ఉదహరణలతో చెప్పినాను. అక్కడ జరుగుతూ ఉన్న అక్రమాలను అరికట్టకుండా ఆ డిపార్టుమెంటు ఆఫీసర్లు చేయు పనులను సరిఅయిన అజమాయిషీ చేయక పోతే పెట్టే ఖర్చు అంతా వృధా అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం—రిజర్వుడు) :—అధ్యక్షా, మనము చర్చించేది ఆంధ్రప్రదేశ రెండవ బడ్జెట్ అనుకుంటాను. నిజముగా చూస్తే ఇది మిగులు బడ్జెటు అని కొందరు సంతోషించవచ్చును గాని ఏ విధముగా మిగులు పడ్డది. ఈ నాడు ప్రజల అభివృద్ధి కొరకు ఏమైనా పనులు జరిగినవా అంటే ఎక్కడా అట్టిది కనపడదు ఈ నాడు మార్కెటు ధరలు రోజురోజుకు పెరిగి పోతున్నవి వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా ? అంటే ఏమీ కన్పించదు. సన్నకారు రైతులు, పేద ప్రజలు అవసర వస్తువులు కొనుక్కోలేని స్థితిలో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం చౌక ధరలను నిర్ణయము చేసి బీద వారికి ఆహార వస్తువులను అందచెయ్యవలయును. చిన్న, పెద్ద, ఇర్రిగేషన్ పనులు అమలు జరుపవలెను అని కోరుచున్నాను.

మా విశాఖపట్టణం జిల్లా చాలా వెనుక బడిన ప్రాంతము అని చాల మంది మిత్రులు చెప్పినారు. ఈ నాడు చెప్పడము కాదు. మద్రాసు శాసన సభ లగాయితు చెప్పుతూనే వచ్చాము కాని యీ జిల్లాను గురించి ఆలోచన చేయడము లేదు. ఆహార దినుసులు బీద ప్రజలకు అందిస్తున్నారాఅని జిల్లాలో రైతులకు నీటి సరఫరా చేస్తున్నారా అన్నది ప్రభుత్వము గుర్తించాలి. విశాఖపట్టణము జిల్లాలో నదులు చెరువులు లేవా ? వున్నవి. కంటికొండ కడికోడ జగన్నాధపురం దగ్గర చంపావతికి ఒక్క డాం నిర్మించడము ప్రభుత్వ దృష్టిలో లేకపోవడము చాలా విచారకరము. ఇక గ్రామ అధికారుల జీతాలు రాను రాను పెంచుకు వస్తున్నామంటారు. కాని గ్రామాధికారుల కష్టాలు ఏమిటో మనము గుర్తించాలి. గ్రామాధికారులు గవర్నమెంటుకు సంబంధించిన వారే. అన్ని ప్రభుత్వ శాఖలు ఈ గ్రామాధికారుల పైన ఆధారపడి ఉన్నవి.కాని నిజంగా చూస్తే వారి కష్టానికి తగిన ఫలితము లభించడము లేదు. ఈ రోజు కరణానికి 5 రూపాయలు, మునసబుకు 3 రూపాయలు, గ్రామ బంట్రోతుకు 2 రూపాయలు, ఎక్కువ యిచ్చినారు.

ఐతే యీ హెచ్చింపు వారికి దేనికీ చాలదు. వాండ్ల పిల్లలకు విద్య ఎట్లు చెప్పించుకోగలరు. వాండ్లకు వైద్య సౌకర్యం విషయమేమి? వాండ్లు వుండడానికి ఇండ్లు ఎట్లు కట్టుకో గలరు ? అనే విషయము మనము గుర్తించాలి. వారికి సరియైన వేతనాలు నిర్ణయించ లేదను కుంటాను. ఈ విధంగా ప్రభుత్వం నడిస్తే న్యాయంగా వుండదని నేను అనుకుంటాను ప్రక్కన ఉన్న కేరళ రాష్ట్రములో గ్రామోద్యోగులకు ఏ విధంగా యిస్తున్నారు టీచర్లకు జీతాలు ఏ విధంగా ఇస్తున్నారో మనము వింటూనే వున్నాము.ఆ విధంగా మన రాష్ట్రములో కూడా గ్రామోద్యోగులకు వేతనాలు ఎందుకు పెంచకూడదో నాకు అర్థం కావడం లేదు ఇక సారాయి, కల్లు త్రాగడము అరి కట్టే విషయాన్ని విన్న విస్తున్నాను. ప్రొహిబిషన్‌స్కీమును సక్రమంగా అమలు జరుప వలసిన పోలీసులలోనే త్రాగుడు, లంచగొండి తనము విపరీతంగా వుంది. జిల్లా పోలీసు అడ్వైజరీ కమిటీలో కూడా మిత్రులు సాగి సూర్యనారాయణ రాజుగారు ఇంకా మా జిల్లా శాసన సభ్యులు అందరు కూడా ఇదే విషయం చెప్పారు.

శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు (నరసీపట్నం—జనరల్): అయ్యా, పోలీసువాండ్లం దరూ త్రాగుతారని నేను చెప్పలేదు.

శ్రీ జి. సూర్యనారాయణ:—ఈ విషయం చెప్పినందుకు చాలా విచారిస్తున్నాను. ఆ నాడు నేనే కాదు, ఆ జిల్లాకు సంబంధించిన ఆదినారాయణగారు, అప్పారావు గారు కూడా వున్నారు. చాల మంది చెప్పాము. ప్రజల సహకారంకూడా వుండాలని అంటే మేము కో-ఆపరేషన్ ఇస్తాము కాని మీరు తీసుకో గలరా అని అడిగితే వారు నోరెత్తలేక పోయారు ఆ విధంగా ఈ పరిపాలన జరుగుతుంది. ఈ నాడు ప్రజల సమస్యలపై శాసన సభ్యులు చేయవలసిన కార్యకలాపాలేమిటో అన్నది మనము గుర్తించాలి. ఒక నియోజక వర్గము నుంచి ప్రజలు ఒక మెమోరాండమును జిల్లా అధికారులకు సమర్పించుకుంటే దానికి సమాధానమే యివ్వడము లేదు. ఒక వారము రోజులకు లేక ఒక నెలకు కాక పోతే ఇంకా రెండు నెలలకైనా సమాధానము యివ్వవచ్చును. అటువంటిది జరుగడము లేదు. ఈ అధికారులు ఏమి చేస్తుంటారో తెలియదు. ఈ విధంగా వుంది పరిపాలనా విధానం. బీదలకు బంజర్లు ఇస్తామన్నారు. వాండ్లకు బంజర్లు ఎంతవరకు యిచ్చారు. రాష్ట్రంలో ఎన్ని బంజర్లు వున్నది లెక్కలు చూపించలేదు. ఇన్ని కుటుంబాలకు బంజర్లు ఇచ్చామనే లెక్కలు చూపించ లేదు. అధికారులు చేసే మోసాలు అంతా యింతా కాదు. ఒక బీద వాడు బంజర్ భూమిని చిరకాలమునుంచి సాగుచేసుకుంటూ వుంటే ఆ పొలము ప్రక్కనవున్న భూకామందు దానిలోనికి ఎన్‌క్రోచ్ అయ్యో లేక తనచేతిలో ఉన్న వాండ్లకు ఆ బంజరును సాగుకు యివ్వడము జరుగు తున్నవి.బీదవాండ్లకు బంజరు భూములు పంచడము లేదు. విజయనగరము—రావూడి గ్రామ విషయము మద్రాస్‌లోను కర్నూల్‌లోను చెప్పినాను. ఇంతవరకు ఆ విషయమై చర్య తీసుకోలేదు. ఒక మూల ప్రజా స్వామికమని ఒక మూల సోషలిష్టు వ్యవస్థ నెలకొల్పుతామని అంటారు. ప్రతివానికి తిండి, బట్ట వుండ డానికి ఇల్లు, విద్య, వైద్య సౌకర్యాలు కలుగ జేస్తామంటారు. ఎక్కడ కలుగ జేస్తున్నారు ? వెంకట రామ రాజుగారు చెప్పారు. దేశంలో ఏరుకలు ఏనాదులు మొదలైన బీద ప్రజలు తిండి లేకుండా మల మల మాడి చస్తున్నారన్నారు, కొన్ని లక్షల మంది తిండి లేక చస్తున్నారన్న సంగతి అందరికీ తెలును. ప్రజా ప్రభుత్వ ప్రతినిధులు చెప్పినదంతా ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని దేశాభివృద్ధి చేయాలి. సంవత్సరానికి కొన్ని జిల్లాలు కాని కొన్ని తాలుకాలు కాని తీసుకొని అక్కడ వున్న ప్రజలకు కావలసిన సౌకర్యాలు చేయాలి. అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా చెప్పవలసిందేమిటంటే విశాఖపట్టణము జిల్లా చాల వెనుక బడిన ప్రాంతము. ఆజిల్లాలో గంటికొండ, గడికొండ, జగన్నాథపురం దగ్గర చంపావతికి డామ్, ఈ

మూడింటిని గురించి కూడా మద్రాసు శాసనసభ లగాయితు చెప్పుకొనే వస్తున్నాము. మెమొరాండములు యిచ్చాము ఆ ప్రాంతాలకు మంత్రిగారు వచ్చినప్పుడు కూడా ప్రజలు మెమొరాండంలు యిచ్చారు. కాబట్టి గంటికొండ, గడికొండ చంపానదికి డాంకట్టే విషయం ప్రభుత్వ దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరానికైనా చర్య తీసుకొని అక్కడ కావలసిన నీటి పారుదల సౌకర్యాలు చేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు బీద ప్రజలు ఎంతో మంది ధరలు విపరీతంగా ఉన్నందువల్ల ఆహార దినుసులు కొనడానికి చాల కష్ట పడుతున్నారు. అటువంటి కష్టాలు కలుగకుండా సక్రమమైన ధరలు నిర్ణయం చేసి బీదలకు తినడానికి సక్రమమైన ఆహార ధరలు నిర్ణయం చేసి ఆహార ధాన్యాలను వారికి అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. శంభురెడ్డి (కమలాపురం):—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ ప్రతిపాదనను నేను సమర్థిస్తున్నాను. ఐతే ఇందుకు రెండు కారణములు గలవు. ఈ బడ్జెట్‌ను సమర్థించుట మాకు తప్పని సరి ఇది మొదటి కారణము. ఈ బడ్జెట్ మిగులు బడ్జెట్ అనుట రెండవ కారణము. ఆర్థిక మంత్రిగారు ప్రతి పక్షము వారిని సంతృప్తి పరచుటకే ఈ బడ్జెట్‌ను మిగులు బడ్జెట్‌గా రూపొందించినారని నేను అనుకొంటున్నాను పన్నులను విధించుటలో ఆర్థిక మంత్రి సిద్ధహస్తులు. ప్రతిపక్ష సభ్యులను సంతృప్తి పరచుటకే ఆర్థిక మంత్రిగారు ఆనంద భైరవిని పాడినారని నేను అనుకుంటున్నాను. ప్రతి పర్యాయము లోటు బడ్జెట్‌ను ప్రతిపాదించుట దేశ ఆర్థిక స్థితికి ఉపయుక్తమైనదిగాదు. అందుచేతనే ఆర్థిక మంత్రిగారు మిగులు బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ప్రతి పక్ష సభ్యులను ప్రభుత్వపక్ష సభ్యులను ఆర్థిక మంత్రిగారు సమదృష్టితో చూచెదరనుటకు ఇది యొక నిదర్శనము. ఆర్థిక మంత్రిగారు ప్రతిపాదించిన ఈ బడ్జెట్‌ను బలపరుస్తూ నాకు తోచిన రెండు మూడు సంగతులు ఆర్థిక మంత్రిగారి దృష్టికి తదితర మంత్రులు దృష్టికి తీసుకొని రావలెనని అనుకొంటున్నాను.

మనకు స్వతంత్రము వచ్చి 10 సంవత్సరములైనది. ఐనప్పటికి పరిపాలనా వ్యవస్థలో మార్పులు చేయలేదు. బ్రిటిష్ వారి పరిపాలన కాలములో , పరిపాలనా వ్యవస్థను ఏ పద్ధతిలో నిర్మించారో అదే పద్ధతిలో అదే మూకలో తయారైన విధంగా ఈ పరిపాలన వ్యవస్థను ఈ నాడు కూడా కొనసాగించటంవల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిన ఫలితంకలుగుటలేదు బ్రిటిష్ ప్రభుత్వం వారు తమ సౌకర్యం కోసం, తమ సౌలభ్యం కోసం, కొన్ని పద్ధతులను కొన్ని హద్దులను ఏర్పాటుచేసుకొని నిర్మించిన పరిపాలన వ్యవస్థ ఈ నాటి పరిస్థితులకు అనుగుణంగా లేదు. మనదీనాడు స్వాతంత్ర్య దేశం. ప్రజాతంత్ర సూత్రాలపై మనమీనాడు పరిపాలన సాగించు కొంటున్నాం. మంత్రులకన్న, కలక్టర్లకే, ఎక్కువ అధికారాలున్నాయని ఈ మధ్య నాకొక మంత్రి గారు చెప్పారు. అది సంతోషించదగ్గ విషయం కాదు. ప్రజలచే ఎన్నుకొనబడిన శాసన సభ్యుల ప్రతినిధులు మంత్రివర్గములోనివారు. రాష్ట్రమునకు సంబంధించినంత వరకు శాసనసభ ప్రభుత్వము ఉన్నతాధికారం గలది. శాసనములను నిర్మించే అధికారము మనకు ఉన్నది. ఇటువంటి శాసనసభ యొక్క ప్రతినిధులైన మన చేతులలో ఎన్నో అధికారములు ఉన్నవి. అయితే మంత్రి కన్న కలెక్టర్‌కే ఎక్కువ అధికారాలున్నాయని భావించడం మంచి పద్ధతి కాదు. పాత కాలపు పరిపాలనా పద్ధతులనే ఇంకను మనము అనుసరిస్తున్నామనే ఉదాహరణంగా ఒక విషయం మనవిచేస్తాను. ఈ నాడు పోలీస్ శాఖలో ఉద్యోగస్తుడుఎన్ని కేసులు నెల నెలా బుక్ చేస్తున్నాడు అనే దానిపైనే అతని సమర్థత గుర్తించేస్థితి ఆ శాఖలో ఉన్నది. కేసులు లేక పోయినట్లయితే దానిని అవమాన కరమైన విషయంగా వారు ఎంచుకుంటున్నారు. ఒక నెలలో కేసులు లేక పోయినట్లైతే కాన్‌స్టేబులు మొదలైన వారిని

గ్రామాల మీదికి తరుముతారు. ఇంటిముందు చిన్న దిబ్బ వేసుకున్నా ఒండ్లకు లాంప్లు లేక పోయినా కేసులు పెట్టి పోలీస్ ఉద్యోగులు వారి నెలసరి కోటాను నింపుకోవటం పరిపాటి ఐపోయింది. నెలాఖరున 5, 6, రోజులు పొంచి ఉండి కేసులుపెట్టడం జరుగుతున్నది. ఇది మంచి సాంప్రదాయము కాదు ఇది వరలో ఇట్టి సాంప్రదాయములను మనము వ్యతిరేకించినాము. నిరంకుశముగ మన దేశమును బ్రిటిష్ వారు పాలించిన కాలములో తయారు చేసిన పరిపాలన వ్యవస్థనే మన మీనాడు కూడ పట్టుకొని ప్రాకులాడటం సక్రమమైన పద్ధతి కాదు. గ్రామములలో కేసులు లేకుండా చేయడం సుఖదాయకమే. అయితే ఏదో విధంగా కేసులు పెట్టి నెలసరి కోటాను నింపుకో చూడటం ఆరోగ్యకరమైన సాంప్రదాయము కాదు. మా కడప జిల్లాకు ఈ మధ్య గవర్నర్ గారు వచ్చారు. మా జిల్లాలో ప్రొహిబిషన్ కేసులను పట్టుకొనుటలో పోలీసులు, నిర్వహించిన పాత్రను మెచ్చుకొన్నట్లు మాకందరకు తెలిసినదే. అయితే ఆ శాఖలోని ఉద్యోగులు ఎన్ని ప్రొహిబిషన్ కేసులు పెడితే అంత అభివృద్ధి కరమైన మార్పును తీసికొని వస్తున్నామని వారు భావించి ఉండవచ్చు అది సమంజసమైనది కాదని మనవి చేస్తున్నాను. గవర్నర్‌గారు వచ్చి వెళ్ళిన తరువాత ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ నాతో మాట్లాడుతూ ఇక ముందైనా మా, డి. యస్. పి. గారి డ్రైవ్ తగ్గిపోతుందని అనుకుంటున్నానని చెప్పారు. అంటే పోలీస్ ఉద్యోగుల మనస్తత్వం ఏలా ఉన్నదో మనకు బోధ పడుతుంది. పరిపాలనా వ్యవస్థలో ఎక్కువ మార్పులను తీసికొనిరావాలి ప్రజలకు రక్షణ కలుగ జేయాలి. ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలిగి క్షేమంగా మనల గలరో ఆలోచించవలెనని ప్రార్థిస్తున్నాను.

మా కడప జిల్లాలో ఊటకాల్వల ద్వారా సాగు చేసుకోవటం అలవాటు. ఈ ఊట కాల్వలను ఎప్పటి కప్పుడు రైతులు స్వయముగానే త్రవ్వుకోవాలి తుంగభద్ర, గోదావరి, కృష్ణా, డెల్టాలలోని, కాల్వల వంటివి కావవి. ప్రతిరోజూ రైతులు ఊట కాల్వలలోనే ఇసుకను తీసివేసి నీరు పారించుకోవాలి. ఇందుకు రైతునకు దాదాపు 50, 60 రూపాయలు ఖర్చు అవుతుంది. కనీసం 2 నెలలు నీరు పారునట్లు చేసినగాని సాగు చేయడం కష్టం. ఒక్కొక్క కూలీకి రోజుకు 1—0—0 చొప్పున ఇచ్చినప్పటికీ గూడ రూ 60—0—0 వరకు నీరు పెట్టుకోటానికే ఖర్చు అవుతుంది. అటువంటి పరిస్థితులలో ఈ ఏటి కాల్వల క్రింద సాగయే భూములకు గూడ హెచ్చు వాటర్ రేట్ విధించడం న్యాయం కాదు.

ఇది ఏ విధంగానూ సమర్థ నీయం కాదు, వాంఛనీయం కాదు. కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఊట కాలువలు ఉన్నవి. వాటి విషయమై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించవలెనని మనవి చేస్తున్నాను. ఏప్రిల్‌లో, చీఫ్ మినిస్టర్ గారు, రెవిన్యూ మినిస్టరుగారు ఏటి కాలువల విషయమై పరిశీలించుటకు మా జిల్లాకు వస్తామని వాగ్దానంచేశారు. ఆ సంగతి ఇప్పుడు ఆర్థిక మంత్రిగారి దృష్టికి కూడా తీసుకు వస్తున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అనంతరామన్ కమిటీవారు రెవిన్యూ సిస్టమ్ గురించి ఎక్కడెక్కడ ఏ ఏ రేట్లు ఉన్నదీ పరిశీలిస్తున్నారు. అందులో సీతారామరెడ్డిగారుకూడా ఉన్నారు.

శ్రీ ఎన్. శంభురెడ్డి.—అయితే తప్పకుండా ఆ విషయం పరిశీలిస్తారని అనుకొంటున్నాను. ఇంకా ఎక్కువ మాట్లాడలని లేదు. అసెంబ్లీలో మాట్లాడాలని 2 సంవత్సరములనుంచి ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పుడు ఈ అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఇంకొక విషయం—కరువు కాటకాలు

ప్రదేశాలనుంచి మా జిల్లాను మినహాయించారు మహబూబ్‌నగర్, అనంతపురం, గుంటూరు, విశాఖ పట్టణం జిల్లాలలో కరువు ఉన్నట్లు, మా జిల్లాలో లేనట్లు చెప్పారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి:—అదికాదు ఇంకా మిగతా జిల్లాల గురించి కలెక్టర్లనుంచి రిపోర్ట్సు రాలేదని చెప్పాను

శ్రీ శంభురెడ్డి:—మా జిల్లాలో వేరుశనగపంట నాశనం అయినది. చావకుండా ఉండటానికి కొంచెం జొన్నలు పండినాయి. ఇటీవల రెవిన్యూ బోర్డు మెంబరుగారు మా జిల్లాలో పర్యటన చేశారు. కె. సి. కెనాల్ ఏరియాలోనే వారు పర్యటన చేశారు. అక్కడ ఆకుల తోటలు, వరి పండి ఉండవచ్చును. ఆ మాదిరిగానే మిగతా ప్రాంతమంతా ఉన్నదని వారు ఒక నిర్ణయానికి రావచ్చును. మేము శిస్తు రెమిషన్ కోసము రివిన్యూ మినిస్టరు గారి వద్దకు పోయినప్పుడు రెవిన్యూ బోర్డు నుంచి రిపోర్టు రావాలని తెలిసింది. మా జిల్లాకు వచ్చిన రివెన్యూ బోర్డు మెంబరు కడప జిల్లాలో కరువు లేదనే అభిప్రాయములో ఉన్నారని ఫైలు వారి వద్దకు పోతే వ్యతిరేకంగా గీత గీస్తారనే అభిప్రాయం మాకు కలిగింది.

తక్కావీ అప్పుల విషయంలో మా జిల్లా కరువు ప్రాంతమని మరిస్తే ప్రజలు చాలా బాధ పడతారు మా జిల్లాలో తప్పకుండా ఎక్కువ కరువు ఉన్నది. గుంటూరుకంటే మా వద్ద తక్కువ కరువు ఉంటుందా ? గుంటూరు జిల్లాలో ఒక్క వాన పడితే పంటలుపండే అవకాశాలున్నాయి. అక్కడ మిగిలిన చోట్ల కృష్ణానది నీరుయిస్తుంది. మా జిల్లాలో వానలు తక్కువ. ఇర్రిగేషన్ సదుపాయాలు తక్కువ. తుంగభద్ర క్రింద అయినా పంట తక్కువ అటువంటి జిల్లాలో తప్పని సరిగా కరువు ఉంటుంది ఈ సంవత్సరం వేరుశనగ పంట అసలే రాలేదు. రైతులు చాలా ఇబ్బందులలో ఉన్నారు అందువల్ల తక్కావీ లోన్సు విషయంలో మా జిల్లాను కూడా చేర్చి తప్పకుండా యివ్వాలని ప్రార్థిస్తూ అధ్యక్షులకు వందనములర్పిస్తూ ముగిస్తున్నాను.

Sri S Ranganatha Mudaliar (*Ramakrishnarajupata*) —Mr. Speaker Sir, The financial picture presented by the Hon. Finance Minister is somewhat cheering. An uncovered deficit of Rs 5 48 crores has turned into a surplus of 3 12 crores. This surplus budget is the first of its kind in the annals of the Andhra State. So far, the situation is encouraging. Two circumstances have contributed to this apparently encouraging situation : firstly, the financial aid received by the State from the Finance Commission in the shape of a generous grant-in-aid of Rs. 4 crores every year for five years from now, and secondly, the fact that there has been less expenditure during this year than the estimate Therefore, the budget estimate for 1958-59 envisages a small surplus of Rs. 79 lacs.

This part of the budget has come in for considerable criticism in the House. Showing surplus by not spending is not considered a sound policy any more than the hoarded wealth of a miser who would not spend a pie on his own amenities but gloats over his hoarded wealth. Any State that finds itself compelled to follow the example of a miser cannot

hope to show any progress. Such a surplus represents no value or utility to the public. My submission is that if only monies had been spent during this year on certain social measures and on measures calculated to improve the conditions of non-gazetted servants and teachers, certainly it would have been a deficit budget. Such a budget would be welcome on all hands as a progressive budget. Therefore, there is no use of rejoicing over this surplus budget.

The Hon. Minister himself has cautioned us against too much optimism. He says that the surplus is only a temporary one and he admits also that much of our requirements, present as well as future, have not been provided for. It behoves us, therefore, to be as vigilant as possible until our requirements are satisfied. Until the poorest man gets a house to live in, clothing to hide his poverty and at least two round meals a day, we have to be very watchful. It is then only that we can say that we have achieved a socialistic pattern of society.

We have heard too often repeated assurances on the floor of this House and elsehwere that the financial conditions will improve where the giant projects on which the State has embarked itself are completed and yield rich results. Of course, it is rather pleasant to contemplate the relatively happy conditions in which our children and children's children may live, but that is no reason why we should suffer for want of minimum amenities of decent living in order to secure the maximum good to unborn generations. Certainly, there is no logic in calling on us to mortgage our meagre prosperity for obtaining optimum good for posterity. What with sporadic taxation—I do not mean to say that we should not have taxation, we should have more taxes, but our policy of taxation seems to be somewhat sporadic and not planned.—What with niggardly measures for improving the condition of the non-gazetted services and teachers, what with paltry provisions made for roads and communications, what with the neglect of minor irrigation schemes, what with the halting policy of the Government in regard to the extension of electricity to rural areas and what with the rise in the prices of foodstuffs, all these and other causes are responsible for the seething discontent which is prevailing in the State. Much of this discontent is likely to diminish if the State would cry halt to some of its ambitious projects and concentrate its attention on minor and medium projects, in minor irrigation schemes, on village housing, village sanitation, village communication and education. It is easier and more natural to rise from small things to big things than to fall heavily from high things to small ones.

Let me now, Sir ,turn to the prohibition policy of the State. This policy has become something like " Sindbad, the Sailor's Old Man of the Sea " On the nack of the State Unless that policy is revised, there is little or no hope of turning the corner. Therefore, in the interests of the welfare and happiness of the preople, I requesrt the Government to cool down a little in regard to this costly and suffocating socio — political experiment.

Lastly, it is somewhat distressing to see and hear, of late, such expressions as " we of Telangana " and " you of Andhra " within the four walls of this House and elswhere too. A tendency which is deplorable enough is insidiously growing among our friends from this greater Andhra that we have come from outside to exploit and victimise them. Indulging in Such expressions as " Telangana " and " Andhra ", I am afraid, may tend rather dangerously towards a progressive deterioration of the relationship between the two peoples who should feel they belong to one united family If our friends from this part of Andhra Pradesh (Telangana) should feel that we have come to exploit them, we are equally justified in feeling whether in our sincere desire to unite with the Telugu people who were not in the former Andhra State we have not after all hung round our necks a mill-stone in the matter

Thank you, Sir.

శ్రీ యస్. శ్రీనివాసరావు (తాడేపల్లిగుడెం—రిజర్వుడు).—అధ్యక్షా, డాక్టర్ గోపాలరెడ్డి గారు ప్రవేశ పెట్టినటువంటి యీ అష్టమ ఆర్థిక ప్రణాళిక (బడ్జెటు)ను నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. కొందరు మిత్రులు దీనిని బల పర్చారు, మరి కొందరు మిత్రులు బలపరచలేక పోయారు. బలిహీన పర్చారు. సాధారణంగా ప్రభుత్వాలకు వలె పార్టీలకు కూడ ఆర్థికమైన బడ్జెట్ ఉంటుంది. వారి వారి పార్టీలకు కూడ ఆర్థిక బడ్జెట్ వేసుకొని, దేశంలో ఎంత క్షామ పరిస్థితి ఉన్నా, తమ పార్టీ ఫండ్ కోసం కొన్ని లక్షల రూపాయలు పేదలైనటువంటి వ్యవసాయ కూలీలనుండి, మా హరిజనుల దగ్గరినుండి కలెక్టు చేస్తున్నారు. తమ పార్టీని నడిపించుకోవటం కోసం ఆ విధంగా డబ్బు వసూలు చేస్తున్నారు. అలాంటప్పుడు, ప్రభుత్వాన్ని నడిపించవలెనంటే, పన్నులు వేయవలసినటువంటి అవసరం ఉన్నదని ఒకప్రక్కన వారే అంగీకరిస్తున్నారు. వెంకటరాజుగారు చెప్పినట్లు లోటు బడ్జెటు ఉన్నప్పుడు "బడ్జెటు చాలా లోటుగా ఉంది, అది సమర్థనీయంగా లేదు" అని పద్యాలు వ్రాసి చదవటం, ఉర్దూలో కూడా పద్యాలు వ్రాసి చదవటం జరిగింది. దాంతో శంకురుడు వెళ్లినట్లు ఒక బండి వెళ్లింది. కాస్త ఛలోక్తిగా 'ఆనంద భైరవి' అన్నందుకు శివరంజని రాగంలో కొంత మంది, శ్రీరాగంలో కొంత మంది, ఎటాక్ ప్రారంభించారు. ఇంకో ఆయన కేవలం 'ఆనంద భైరవి' అన్నదానిని ఒక మందుగాను, కంట్లో వేసుకొనే కళ్ల కలికం గాను వర్ణించారు. ఆయనకు ఆనంద భైరవి అంటే, రాగమో,మందో కూడా తెలియలేదు. ఆ విధంగా కాకుండా మనం నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలి. అందరూ పుడుతూనే అన్ని 'ఇజాలలో' ఆరితేరినవారు కాలేదు. ప్రతివారు కొన్ని కొన్ని

దేశాలనుండి కొన్ని కొన్నిసిద్ధాంతాలు నేర్చుకున్నారు. ఒకరు హ్యూమానిజం అంటే, ఇంకొకరు మార్క్సిజమ్ అంటారు. ఒకరు సోషలిజమ్ అంటే మరియొకరు మెటీరియలిజమ్ అంటారు. ఇంకొకరు లెనినిజమ్ అంటారు ఈ విధంగా రకరకాల ఇజమ్స్ నేర్చుకొన్నారు. ఆ నేర్చుకొన్నటువంటి ఇజమ్స్ అమలు జరిపే టప్పుడు చాలా చిక్కులు వస్తుంటాయి.

నేను అనేకసార్లు యీ ఫ్లోర్‌నుంచి చెప్పిఉన్నాను. వర్ణ వర్గరాహిత్య సమాజాన్ని సృష్టించాలని కమ్యూనిస్టు మిత్రులు తలంచినా, కాంగ్రెసు మిత్రులు తలంచినా, దానికి చాలా వ్యతిరేకమైనటువంటి ఒక సమాజం మన దేశంలో వేల సంవత్సరాల ముందునుంచి ఉన్నదని మనం గుర్తు పెట్టుకోవాలి. ఆ వర్ణ వ్యవస్థలో నుండి, ఆ మనుధర్మ సూత్రాందగ్గరనుండి, కోట్లాది ప్రజల దగ్గరనుండి, నవాబుల దగ్గర నుండి, నిరుపేదల దగ్గరనుండి, హరిజనుల దగ్గరనుండి మార్పులు తీసుకు వచ్చి ఒకే ఒక రకమయిన సంస్కృతితో, ఒకే ఒక రకమైన ఆర్థిక విధానంతో ముందుకు పోవాలంటే, అది ఎంత కష్టమైన విషయమో, ప్రాక్టికల్‌గా యోచిస్తే గాని, మనకు అర్థంకాదు. బడ్జెటు అంకెలమీద దృష్టి పెట్టకుండా, స్టేట్‌లో జరుగుతున్న ప్రోగ్రెస్ మీద దృష్టి పెట్టకుండా, కేవలం పార్టీనే దృష్టిలో పెట్టుకొని, అయిన దానికి కాని దానికి విమర్శించటమే ప్రధానంగా పెట్టుకొనేవారు ఈ బడ్జెటును బలపరచలేరు. అలా కాకుండా బడ్జెటు ఇంప్రూవ్‌మెంట్ కోసం కొన్ని సూచనలు వేయవచ్చు. ఆర్థిక సేకరణ గురించి, ప్రభుత్వ యంత్రాంగాన్ని రీమోడల్ చేసే దానిని గురించి కొన్ని విషయాలు చెప్పవచ్చును. మేము కేవలం సంజీవ రెడ్డి, గోపాలరెడ్డిగారల వెనకాల రాంభజన చేసేవారమే అయినప్పటికినీ మేము కూడ కొన్ని సూచనలు, విమర్శలు చేస్తున్నాము. అవి ఒకొక్కప్పుడు చాలా కటువుగానే ఉంటున్నాయి. ఈ డెమాక్రసీలో అటు వంటి హక్కు మాకు ఉన్నది. ఎక్కడో శివలోకంలో ఒకాయన శివరంజని ఆలాపిస్తే, దానికి ఇక్కడ వైలెన్ వాయించే విధానం మాకు లేదు. ఒకే ఒక రకమైనటువంటి కేక వేస్తే, దాని వెనుక డాన్స్ చేయవలసినటువంటి అవసరం మాకు లేదు. మేము ప్రధానమైన పాలసీకి కట్టుబడి ఉంటాము. వివిధ మైన విషయాలలో ఎక్కడైనా మాకు విభేదాలు వస్తే, చర్చించుకోవటానికి మాకూ పార్టీ మీటింగ్‌లు ఉన్నాయి. మాకు అట్టి అవకాశాలు ఉన్నాయి. మేము కూడ విమర్శ చేస్తూనే ఉంటాము. పూర్వకాలం లో ఎక్కువ పదజాలం ఉపయోగించి పేదల కష్టాలు గురించి గట్టిగా మాట్లాడితే ప్రజానీకంహర్షించేది. కాని ఇవాళ "గుడ్లు పైకొచ్చే వరకు గులాబ్‌జామ్ ఆయసం వచ్చేవరకు పాయసం తిని, పేదవాళ్ల గురించి పెద పెద్ద పదజాలంతో, గట్టిగా మాట్లాడే వారిని హర్షించే ప్రజానీకం ఇప్పుడు లేదు. ఎందుకంటే ఈ నాడు అందరూ ఆ విధంగా మాట్లాడుతున్నారు. ఇవాళ కొన్ని పేదరికం గురించి కవిత్వం వ్రాస్తే గాని అప్—టు—డేట్ కవికాదు. కాబట్టి, దానివల్ల ప్రయోజనం లేదు. ఈ రోజున అన్ని పక్షాలవారు నిర్మాణాత్మకమైన సూచనలు చేయవచ్చును. కొందరు మిత్రులు తమకు ఉండే పూర్వ విధానాలను, పాత పాలసీని మార్చుకొని నూతనమైన విధానాలతో సోషలిస్టు సమాజంగా మార్చుతామని చెబుతున్నారే గాని, ఇక్కడ తాము విమర్శించే పాలసీలో మార్పు కనిపించటం లేదు. విమర్శ వద్దని నేను చెప్పటంలేదు. ప్రభుత్వము అనేకమైన ఘన కార్యాలు చేశామని చెబుతున్నారే, వాటిల్లో ఒకటైనా అన్ని పార్టీల వారికి ప్రజలకు మోదకరమైనది కన్పించదే ? ఫలానా పని చేశాము అని అంటే దానికి అభినందన అవేది కన్పించదు. అభినందించ లేక పోవడము ఒక అలవాటు అయిపోయిందిగనుక , ఆ ఖండి అలా సాగిపోతున్నది. ఇక బడ్జెటు విషయాలకు వస్తున్నాను. గత రెండు శాసనసభా బడ్జెటు సమావేశాలలో నేను కొన్ని నిర్మా ణాత్మకమైన సూచనలు చేశాను. నా సూచనలు మాజీ ముఖ్య మంత్రిగారు విన్నారు. ఇప్పటి ముఖ్య మంత్రి

గారు కూడ విన్నారు. వీరిద్దరు రెండు నిమిషముల పాటు కొంచెము ఆలోచించి నట్లయితే, నేను చేసిన సూచనలలో సత్యము ఉన్నదని , బహుళ ప్రయోజనమున్నదని, అది అన్ని పార్టీల వారికి కూడ ఆమోద కరమైన విషయముగా ఉన్నదని వారు తప్పక భావిస్తారని నా నమ్మకము. రాష్ట్రములో భూసంస్కరణలు ప్రవేశ పెట్టాలని బ్రహ్మాండమైన లెక్కలను తీసుకున్నారు. ఆంధ్ర ప్రాంతములోని పరిస్థితులు నాకు తెలుసు తెలంగాణా ప్రాంతములోని పరిస్థితులూ తెలుసు. కాని ఆంధ్ర ప్రాంతములో సుమారు 14,15 లక్షల ఎకరాల దాకా బంజరు భూములున్నవి. కొల్లేరు ప్రాంతములో సుమారు 48 వేల ఎకరాల దాకా బంజరు భూములున్నవి. ఇవిగాక నూతనముగా నిర్మించుచున్నటువంటి ప్రాజెక్టుల ఏరియా క్రిందకు వచ్చేవి. బాగా సారవంతమైన భూములు కొన్ని ఏర్పడుతున్నవి. వీటి అన్నింటిలోకి చాలా ప్రదేశాలలో, నివసిస్తున్నటువంటి వారు సామాన్యముగా అందరు పేద వారే. ఇందులో Backward Classes, Harijans, Field Labour Co-operative Socities ను ఏర్పరచుకుని వ్యవసాయము చేస్తున్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఈ సొసైటీలకు ధన సహాయము చేస్తేగాని వారు సంతృప్తికరముగా వ్యవసాయము సాగించలేరు. వారికి ధన సహాయము చేయటానికి ఒక పది లక్షల పెట్టు బడితో ఒక Finance Corporation ను ఏర్పాటుచేసి, కేంద్రప్రభుత్వాన్ని కూడా కొంత ధన సహాయము చేయమని అడిగితే, కేంద్ర ప్రభుత్వం నుంచి కనీసము 50 లక్షలు తెచ్చుకోటానికి అవకాశము వుంటుంది. అలాంటి Corporation ఒకదానిని ఈస్టేటుకు ఏర్పాటు చేసుకుంటే వ్యవసాయము ఈ సొసైటీలద్వారా అభివృద్ధికి తేవచ్చు. అయితే అందులో రాజకీయ పార్టీల వారిని గాని, పలుకు బడి గల ధనవంతులు గాని చేరితే మట్టుకు, ఈ Corporation యొక్క ప్రయోజనమును సొసైటీలో చేరిన వారు అందరు లేబరర్సు గానే ఉంటారు గనుక , ఏ మాత్రము పొందలేరని నా దృఢ విశ్వాసము. ఎందువల్లనంటే ధనవంతులు, రాజకీయ పార్టీల వారు అందరూ అందులో ఉంటే, ఈ Labourers వారిని అధిగమించి ప్రయోజనము పొందలేరు గనుక, వారు ఉండకూడదనిఅంటున్నాను. ఆ కార్పొరేషనుకు ఈ బడ్జెటులో నే first step గా కొంత allot చేయుమని కోరుతున్నాను.

రెండవది, మనము వెనక ఆంధ్రరాష్ట్రములో ఉండగా హరిజనుల కష్ట సుఖములను గురించి విచారించటానికి మన state కు అంతటికి ఒక Enquiry Committee ని వేసి యున్నారు. ఆ కమిటీ రాష్ట్ర మంతటను పర్యటించి కొన్ని సూచనలు ప్రభుత్వానికి పంపియున్నారు. అయితే ఆ కమిటీ వారు చేసిన సూచనలన్నింటిని అమలు జరపమని నేను కోరడము లేదు, గాని ఆ కమిటీని Statutory Body గా చేయుమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధముగా చేయుమని అనేక చోట్లనుంచి తీర్మానాలు కూడా చేశారు. హరిజనుల సమస్య ఎల్లప్పుడును ఉండేదే. కేవలము ఒక కోటి రూపాయలు వాళ్ళ అభివృద్ధికి అవతల పెట్టినంత మాత్రాన వాళ్ళసమస్య ఒక్కసారిగా పరిష్కారము కావేరదు. అది ఎల్లప్పుడు ఉంటూ ఉండేదే గనుక, దానిని Statutory Body గా చేస్తే మరింత ప్రయోజన కరముగా ఉంటుంది. అందులో హరిజనుల కొరకు బడ్జెటులో ఏమీ provide చేయలేదు. ఇదివరకు మనము మద్రాసు రాష్ట్రములో ఉండగా అప్పుడు మన గోపాలరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అప్పుడు నేను శాసన సభ్యు

డను కాదు. వారు Finance Minister గా ఉన్నప్పుడు నేను వారి వద్దకు వెళ్లి హరిజనుల కష్టములను తెలుపుతూ ఒక చిన్న పద్యము నేను వారికి వినిపించాను అదేమిటంటే:—

వాసన లేని పువ్వు ! బుధవర్గము లేని పురంబు !
భక్తి విశ్వాసము లేని భార్య ! గుణవంతుడు కాని కుమారుడున్ !
సదాభ్యాసము లేని విద్య ! పరిహాస ప్రసంగము లేని వాక్యముల్ !
గ్రాసము లేని కొలువు కొరగాదుర ! మత్స్య గిరీంద్ర వల్లభా !

అని చదివాను . కాబట్టి దీనిని బట్టి గ్రాసము లేనటువంటి కొలువు చేయడము చాలా కష్టతరమైన విషయము. ఇక ఉపాధ్యాయుల విషయములో ప్రభుత్వము నిరాధారణ చూపారు. కరణముల విషయములో ప్రభుత్వానికి వచ్చే ఆదాయము ఎంతో గూడ తెలియనటువంటి ఆ చిత్రగుప్తుని ఆందోళన మంత్రిగారిచెవిన శోకింది. దాని కొరకు ఒక బ్రహ్మాండమైన కమిటీని వేశారు ఒక రిపోర్టుకూడ సేక రించారు. ఏదో కొద్దో గొప్పో కరణములకు మునసబు వగైరాలకు సహాయముగ ప్రభుత్వము జీతాలు హెచ్చింపు చేసింది. అదే మాదిరిగ పోలీసువారు ఉన్నారు. ఇదివరకటి శాసన సభా సమావేశములలో ఈ పోలీసు వారి జీవితము విషయము నేను ఒక పద్యము రూపములో ప్రభుత్వానికి చదివి వినిపించాను. పోలీసు వారు యీ నాటి పరిస్థితులను బట్టి జీవనములు గడపడము ఎంత కష్టతరములుగ నున్నదో ప్రభుత్వము గమనించినట్లు లేదు. మొన్న ఈ మధ్యనే ఒక పోలీసు తనకు వచ్చే జీతముతో తన కుటుంబ పోషణ జరగ లేదని ఆత్మహత్యకూడ చేసుకున్నాడు. ఈ సంగతి ప్రభుత్వానికి తెలుసు పేపర్లలో కూడ పడింది. అతని మరణ వాంగ్మూలములో ఆ విధముగా తెలియ జేశాడు. ఈ నాటి పోలీసువాళ్ల జీవితములు ఎంతో కష్టముగా గడుపుతున్నారు. కుటుంబ పోషణ జరగనటువంటి ఒక పోలీసువాని భార్య యీ క్రింది విధముగ భర్తను అంటుందటః:—

ఏమండీ ! మీరు ఎప్పుడు చూచిన ! ముద్దు మురిపెం చూపక పోరు !
పరసం విరసం నలుపగ బోరు ! ఎప్పుడు చూచిన ఒకటే తొందర !
బెల్టు తోముట ! బట్టన్సు తోముట ! పాగా చుట్టుట ! పట్టీ కట్టుట !
మీ బెల్టు మాత్రము నేనుపయోగించనా !
పగలవగాను ! కనబడరైరి ! రాత్రులందున నైటు డ్యూటీలు !
ఆఫ్ డ్యూటీ రోజున అగుపడకుండా ! ఎక్కడెక్కడో షికారు జేతురు !
ఇంతా జేసి తెచ్చేదేమిటే, ఎందుకు చాలని ఇరువది రూకలు !
